తెలుగు దినపత్రిక
RNI TG TEL/ 26/A0381
# సిరి
People's Voice
వార్త పత్రిక
07-05-2026
గురువారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 94
PUBLISHED FROM HYDERABAD
పేజీలు-8 వెల:రూ.4 /–

## తెలంగాణాలో పలు కార్పొరేషన్ ఛైర్మెన్ల భర్తీ

తెలంగాణ బ్యూరో
సిరి న్యూస్: మే6

తెలంగాణ రాష్ట్రంలోని పలు కార్పొరేషన్ పదవులు భర్తీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు బుధవారం ఉత్తర్వులు జారీచేశారు.15 కార్పొరేషన్ ఛైర్మెన్ వైస్ ఛైర్మెన్ పదవులకు పలువురిని నామినేట్ చేసారు.



3

## తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై వీడని ఉత్కంఠ!

- విజయ్‌కు షాక్ ఇచ్చిన గవర్నర్..
- సంఖ్యాబలం చూపిస్తేనే అనుమతి

4



## ఏడేళ్ల బాలుడి హత్యాచారం

- యూపీలో దారుణ ఘటన
- దుండగుడిని కాల్చి చంపిన పోలీసులు



4

# వేటుకు వేళాయే

బీజేపీ ప్రక్షాళనకు హైకమాండ్ సన్నాహాలు
బెంగాల్ వ్యూహాన్ని ఇక్కడా అమలు చేసే యోచన
పార్టీకి అందుబాటులో ఉండాలని ఆదేశాలు
గ్రూపులు కట్టే లీడర్లకు సీరియస్ వార్నింగ్
పీఎం మోదీ సభ తర్వాత ఫుల్ ఫోకస్



తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ అగ్రనాయకత్వం తన వ్యూహాలకు పదును పెడుతోంది. రాష్ట్రంలో పార్టీని సమూలంగా ప్రక్షాళన చేసేందుకు ఢిల్లీ పెద్దలు సిద్ధమైనట్టు తెలుస్తోంది. గతంలో పశ్చిమ బెంగాల్‌లో అమలు చేసిన కఠినమైన వ్యూహాలనే ఇక్కడా ప్రయోగించి, కేడర్‌ను క్రమబద్ధీకరించాలని హైకమాండ్ నిర్ణయించింది. ప్రధానంగా పార్టీలో కొనసాగుతున్న అంతర్గత విభేదాలు, వర్గపోరుపై ఉక్కుపాదం మోపాలని, కేవలం సోషల్ మీడియాకే పరిమితమైన 'షో' నేతలను పక్కన పెట్టాలని భావిస్తోంది. 2



# డీఏకు సర్కార్ ఎగనామం?!

## సాధారణ ఉద్యోగుల్లో తీవ్ర ఆగ్రహం



### హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

- ఫేజ్-3కింద ఎయిర్‌పోర్ట్-ఫ్యూచర్ సిటీ కారిడార్
- కేంద్రమంత్రి ఖట్టర్‌కు సీఎం వినతి

2

పీఆర్సీలో విలీనం పేరుతో ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలకు గండి
పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను రెండో పీఆర్సీలో కలిపేందుకు కుట్ర?
సర్కార్ ప్రతిపాదనకు వంత పాడుతున్న ఉద్యోగ జేఏసీ నేతలు
మొత్తం 12.74% బకాయిల కన్నేసిన ప్రభుత్వం
2024 జనవరి నుంచి పెండింగ్

**తెలంగాణ బ్యూరో (సిరి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు దక్కాల్సిన ఆర్థిక ప్రయోజనాలకు గండికొట్టేందుకు కాంగ్రెస్ సర్కార్ భారీ ప్రణాళిక సిద్ధం చేసిందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కరువు భత్యం (డీఏ) బకాయిలకు ఎగనామం పెట్టేందుకు 'విలీనం' అనే కొత్త ప్రతిపాదనను తెరపైకి తెచ్చి ఉద్యోగులను ముంచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఉద్యోగ వర్గాలు మండిపడుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వానికి మద్దతుగా ఉద్యోగ సంఘాల జేఏసీ నేతలు వంతపాడటం పట్ల సాధారణ ఉద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

మిగతా 2 లో

## ఐపీఎస్ ఆపరేషన్

### ప్రజా రక్షణ కోసమా? పబ్లిసిటీ స్టంట్ కోసమా?

పోలీసింగ్ వైఫల్యాన్ని వదిలేసి.. కెమెరాల ముందు 'సింగం' ఫోజులా?
మల్కాజిగిరి సీపీ సుమతి 'మఫ్టీ' డ్రామాపై నెటిజన్ల ఫైర్



శాంతిభద్రతల పరిరక్షణ అంటే క్షేత్రస్థాయిలో నిఘాను బలోపేతం చేయడ మా.. లేక సినిమాల్లో మాదిరిగా మఫ్టీలో వెళ్లి సోషల్ మీడియాలో రీల్స్ చేసు కోవడమా? ఇప్పుడు ఇదే ప్రశ్న హైదరాబాద్ పోలీస్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. మల్కాజిగిరి నూతన సీపీగా బాధ్యతలు చేపట్టిన సుమతి గారు, దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్ వద్ద అర్ధరాత్రి వేళ నిర్వహించిన 'ఆపరేషన్ మఫ్టీ'పై ప్రశంసల కంటే విమర్శలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇదంతా కేవలం సోషల్ మీడియాలో 'హైప్' కోసమేనని నెటిజన్లు పెదవి విరుస్తున్నారు. 2



## వైద్యారోగ్య శాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ

### నారాయణఖేడ్ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 18 వేల ఉద్యోగాల భర్తీని చేపట్టామని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం, నర్సింగ్ ఆఫీసర్ల ఉద్యోగ ఫలితాలను వెల్లడిస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా, వైద్య, మహిళా సాధికారత, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. 2

### భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి

## బాధ్యతల స్వీకారం



.. వివరాలు 2లో



## కాంగ్రెస్‌ది 'దగా' రైతు మేళా..

డిక్లరేషన్ ఒక బోగస్ పత్రం
ఎకరాకు రూ. 15 వేల భరోసా ఏమైంది?
రాహుల్, రేవంత్ రైతులను వంచించారు..
రుణమాఫీ నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్
హనుమకొండలో సర్కారుపై నిప్పులు

వివరాలు 3వ పేజీలో



# ఐపీఎస్ ఆపరేషన్..

## ప్రజా రక్షణ కోసమా? పబ్లిసిటీ స్టంట్ కోసమా?

### మల్కాజిగిరి సీపీ సుమతి 'మఫ్టీ' డ్రామాపై నెటిజన్ల ఫైర్

### పోలీసింగ్ వైఫల్యాన్ని వదిలేసి.. కెమెరాల ముందు 'సింగం' ఫోజులా?

**హైదరాబాద్, మే 6 సిరి న్యూస్:** శాంతిభద్రతల పరిరక్షణ అంటే క్షేత్రస్థాయిలో నిఘాను బలోపేతం చేయడమా.. లేక సినిమాల్లో మాదిరిగా మఫ్టీలో వెళ్లి సోషల్ మీడియాలో రీల్స్ చేసుకోవడమా? ఇప్పుడు ఇదే ప్రశ్న హైదరాబాద్ పోలీస్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. మల్కాజిగిరి నూతన సీపీగా బాధ్యతలు చేపట్టిన సుమతి గారు, దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్ వద్ద అర్ధరాత్రి వేళ నిర్వహించిన 'ఆపరేషన్ మఫ్టీ'పై ప్రశంసల కంటే విమర్శలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇదంతా కేవలం సోషల్ మీడియాలో 'హైప్' కోసమేనని నెటిజన్లు పెదవి విరుస్తున్నారు.

### వివాదాస్పదంగా 3 గంటల 'మఫ్టీ' వేచిచూపు

నగర కమిషనర్ స్థాయి అధికారి అర్ధరాత్రి వేళ ఒంటరిగా బస్టాండ్ వద్ద మూడు గంటల పాటు నిల్చున్నారంటే, అక్కడ పెట్రోలింగ్ వ్యవస్థ ఎంతలా నిర్వీర్యమైందో స్పష్టమవుతోంది. ఆ మూడు గంటల పాటు అటుగా ఒక్క పోలీస్ వాహనం కూడా రాకపోవడం శాఖాంతర్గత వైఫల్యానికి నిదర్శనం. ఆ వైఫల్యాన్ని సరిదిద్దాల్సింది పోయి, తానే బాధితురాలిగా మారి ఆకతాయిలను రెచ్చగొట్టేలా వ్యవహరించడం వెనుక 'సెల్ఫ్ పబ్లిసిటీ' దాగి ఉందనే ఆరోపణలు వస్తున్నాయి. కేవలం కొందరు పోకిరీలను పట్టుకోవడానికి ఒక ఐపీఎస్ అధికారి తన విలువైన సమయాన్ని ఇలా వెచ్చించడం ఎంతవరకు సమంజసమని పోలీస్ వర్గాల్లోనే చర్చ నడుస్తోంది.

### రీల్స్ కోసం ఆరాటమా?

ఈ ఆపరేషన్ జరిగిన తీరు చూస్తుంటే, అంతా ఒక పక్కా ప్లాన్ ప్రకారం షూటింగ్ జరిగినట్లుగా ఉందని విమర్శకులు అంటున్నారు. ఎస్సై వచ్చి సెల్యూట్ చేయడం, వెంటనే కెమెరా కళ్లు ఆ దృశ్యాలను బంధించడం.. ఇవన్నీ చూస్తుంటే సోషల్ మీడియాలో వైరల్ అవ్వడమే లక్ష్యంగా ఈ డ్రామా నడిచినట్టు తెలుస్తోంది. "మేడం.. నిజంగా మీకు మహిళా భద్రతపై చిత్తశుద్ధి ఉంటే, నగరంలో షీ టీమ్స్ (రాష్ట్రవ ుఝఎం) ను బలోపేతం చేయండి, సీసీ కెమెరాల నిఘా పెంచండి.. అంతేకానీ ఇలా మఫ్టీలో వెళ్లి బేరాలాడటం ఏంటి?" అని నెటిజన్లు సూటిగా ప్రశ్నిస్తున్నారు.

### బడా బాబుల జోలికి వెళ్లరా?

రోడ్లపై తిరిగే సామాన్య ఆకతాయిలను పట్టడం సులభమే కానీ, రాజకీయ అండదండలతో చెలరేగిపోయే బడా బాబులు, అవినీతి తిమింగలాలపై ఇలాంటి మఫ్టీ ఆపరేషన్లు ఎందుకు చేయడం లేదని ప్రజలు నిలదీస్తున్నారు. కేవలం సామాన్యులను పట్టుకుని 'లేడీ సింగం' అనిపించుకోవడం కంటే, వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్దడంపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మొత్తానికి సుమతి గారి 'సాహసం' ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద వివాదానికే తెరలేపింది.

# భద్రతా సలహాదారుగా శివధర్ రెడ్డి బాధ్యతల స్వీకారం

### నిగవర్నర్‌తో మర్యాదపూర్వక భేటీ

**హైదరాబాద్, మే 6 సిరి న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుగా రిటైర్డ్ ఐపిఎస్ అధికారి, మాజీ డిజిపి బి. శివధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లోని 8 వ ఫ్లోర్ లో ఈ బాధ్యతలను చేపట్టారు. శివధర్ రెడ్డి ని నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రత, నేర నియంత్రణ, మాదకద్రవ్యాల (నార్కోటిక్స్) నిర్మూలన మరియు రహదారి భద్రత వంటి కీలక అంశాల్లో ఆయన తన అనుభవాలతో సాఫీగా కొనసాగేందుకు సహకరించనున్నారు. ఐపిఎస్ అధికారిగా 32 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ముఖ్యంగా, అంతర్గత భద్రత, మావోయిస్టులను జనజీవన ప్రవంతిలో చేర్చే కార్యకలాపాలలో క్షేత్రస్థాయిలో విశేష సేవలందించారు. గతంలో ఇంటిలిజెన్స్ విభాగంతో పాటు పలు కీలక శాఖల్లో సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉంది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శివధర్ రెడ్డి రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్సర్ శివప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం బి.శివధర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో పలువురు ఐపిఎస్ అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ సిపి వి.సి. సజ్జనార్, ఇంటెలిజెన్స్ అడిషనల్ డిజిపి శ్రీ విజయ్ కుమార్, మల్కాజిగిరి సిపి శ్రీమతి బి. సుమతి, ఐ జి పి (పీ అండ్ ఎల్) గజరావు భూపాల్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హోం శాఖ, పోలీసు విభాగానికి చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.



# డీఏకు సర్కార్ ఎగనామం?!

### ఎగ్గొడితే ఊరుకోబోమని ఉద్యోగ లోకం హెచ్చరిక




రాష్ట్రంలోని ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను రెండో పీఆర్సీలో విలీనం చేయడం వల్ల ఉద్యోగ లోకం భారీగా నష్టపోయే ప్రమాదం ఉందని, అసలు పీఆర్సీ అమలు తేదీ తర్వాత వచ్చే డీఏలను విలీనం చేయడం చట్టవిరుద్ధమని మేధావులు స్పష్టం చేస్తున్నారు.

### ఐదేళ్లకోసారి పీఆర్సీ ప్రకటించే సంప్రదాయం

సాధారణంగా రాష్ట్రంలో ప్రతి ఐదేళ్లకోసారి పీఆర్సీ ప్రకటించే సంప్రదాయం ఉన్నప్పటికీ, కొత్త వేతన స్కేళ్లు అమలులోకి వచ్చిన తర్వాత వచ్చే డీఏలు ఎప్పుడూ విడిగానే ఉండాలని, వాటిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు విడుదల చేయాలని నిబంధనలు చెబుతున్నాయి. ప్రస్తుత ప్రభుత్వం 2024 జనవరి నుండి 2026 జనవరి వరకు ఇవ్వాల్సిన సుమారు 12.74% డీఏ బకాయిలను విలీనం చేయడం ద్వారా ఉద్యోగుల పొట్ట కొట్టాలని చూస్తోందని ఆరోపణలు వస్తున్నాయి. ఒకవేళ ఈ పెండింగ్ డీఏలను పీఆర్సీలో విలీనం చేస్తే, ఉద్యోగులకు రావలసిన భారీ మొత్తంలోని బకాయిలు నగదు రూపంలో అందవని, పైగా ఫిట్‌మెంట్ శాతం తగ్గి నికర వేతనం ఆశించినంత ఉండదని ఉద్యోగ సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విలీనం పేరుతో మూలవేతనం, హెచ్‌ఆర్‌ఏ వంటి ఇతర అలవెన్సుల పెంపును అడ్డుకుంటే రిటైర్మెంట్ తర్వాత వచ్చే గ్రాట్యుటీ, పెన్షన్ వంటి ప్రయోజనాలకు కూడా గండి పడుతుందని వాదిస్తున్నారు. పీఆర్సీకి ముందున్న డీఏలను విలీనం చేస్తే ఇటీవల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో జరిగిన సమావేశంలో కొందరు యూనియన్ నేతలు ప్రభుత్వ ప్రతిపాదనలకు వంతపాడటం పట్ల జేఏసీలోనే చీలిక వచ్చినట్లు కనిపిస్తోంది. 2023 జూలై 1కి ముందున్న డీఏలను ప్రభుత్వం ఇప్పటికే క్లియర్ చేసినందున, ఆ తర్వాత పెండింగ్‌లో ఉన్న 5 డీఏలను పీఆర్సీలో కలపడం ఏ రకమైన సంప్రదాయమో అర్థం కావడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. పీఆర్సీకి ముందున్న డీఏలను విలీనం చేస్తే మూలవేతనం పెరిగి మేలు జరుగుతుంది కానీ, పీఆర్సీ గడువు తర్వాత వచ్చే డీఏలను కలపడం వల్ల తక్షణ ఆర్థిక ప్రయోజనం కోల్పోవడమే కాకుండా భవిష్యత్తులోనూ తీరని నష్టం జరుగుతుందని పేర్కొంటున్నారు. ప్రభుత్వం తన ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి అనుసరిస్తున్న ఈ విధానాన్ని మానుకోవాలని, పెండింగ్ డీఏలను వెంటనే నగదు రూపంలో విడుదల చేయాలని తెలంగాణ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

# వైద్యారోగ్య శాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ

### నారాయణఖేడ్ ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

### కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ



**సంగారెడ్డి, మే 6 సిరి న్యూస్:** ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో సుమారు 18 వేల ఉద్యోగాల భర్తీని చేపట్టామని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు . త్వరలో మల్టీపర్పస్ ఏఎన్ఎం, నర్సింగ్ ఆఫీసర్ల ఉద్యోగ ఫలితాలను వెల్లడిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా, వైద్య, మహిళా సాధికారత, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యకరణ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని బాలసదనంలో స్థానిక శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా బాల సదనాలను, అంగన్వాడీలను కాపాడుకునే గురుతర బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రంలో అంగన్వాడీల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వ, సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గర్భిణీ, బాలింతలకు, 3 నుండి 6 ఏండ్ల పిల్లలకి ఒక పూట సంపూర్ణ భోజనం, ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ అందించడం, మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకి పూర్వ ప్రాథమిక విద్య అందించడంతోపాటు పోషకాహారం, ఆరోగ్యం, ప్రీ - స్కూలు, రోగ నిరోధకత, రిఫరల్ సేవలు, ఆరోగ్య పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. గ్రామాలలో అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తల సేవలను అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా వీరి సేవలను మంత్రి కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న బాలసదనం బాలికలతో మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖాముఖిగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలసదనంలో తక్షణమే ఆర్ఓ ప్లాంట్ ని ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా, శిశు , వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారోత్సవాలలో జిల్లాలో చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ శుభ్రత, 18 సంవత్సరాల పైబడిన సిసిఐ పిల్లలను గుర్తించడం, ఆరోగ్య శిబిరాలు నిర్వహించుట, అత్యవసర సర్టిఫికెట్లు ఆరోగ్య కార్డుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం, సంస్థల నుండి పిల్లలను బయటికి డిశ్చార్జ్ చేసి తిరిగి వారికి పునరావాస కల్పించుట మరియు ఫాలో అప్ పక్రియ, రెసిడెన్షియల్ స్కూల్స్ లో చేర్పు పక్రియ ఇలాంటి అంశాలను జరిగిందని అధికారులు మంత్రికి వివరించారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డా.సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్, సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, మున్సిపల్ కమిషనర్ ప్రశాంత్, సుజాత, ఆశ్రమ నిర్వాహకురాలు విజయ కుమారి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# శివధర్ రెడ్డి నియామకంపై హైకోర్టులో పిటిషన్ దాఖలు

**హైదరాబాద్, మే 6:** రాష్ట్ర భద్రతా సలహాదారుగా మాజీ డీజీపీ శివధర్ రెడ్డి నియామకం సవాల్ చేస్తూ హైకోర్టులో టి. ధన్‌పాల్ రావు పిటిషన్ దాఖలు చేశారు. ఆయన నియామకంపై ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 559పై స్టే విధించాలని హైకోర్టుకు ఆయన విజ్ఞప్తి చేశారు. తాత్కాలిక డీజీపీ నియామకంపై గతంలో దాఖలు చేసిన పిటిషన్‌కు అనుబంధంగా కొత్త అప్లికేషన్‌ను పిటిషనర్ కోర్టులో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా డీజీపీ నియామకం జరిగిందని తన పిటిషన్‌లో ధన్‌పాల్ రావు స్పష్టం చేశారు. యూపీఎస్సీ నుంచి అర్హుల జాబితా తీసుకోలేదని ఆరోపించారు. ఆ పిటిషన్ పెండింగ్‌లో ఉండగానే.. డీజీపీగా నియామకం జరిగిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. చీఫ్ సెక్రటరీ ర్యాంకులో ఆయనను నియమించడంపై పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం

మొదటి పేజీ తరువాయి

ఫేజ్-3 కింద చేపట్టాలని కోరారు. ఏడు కారిడార్లతో కూడిన మెట్రో ఫేజ్-2సమగ్ర ప్రణాళికను రూపొందించి డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హైదరాబాద్ మెట్రో ఫేజ్-2, మెట్రో ఫేజ్-3పై కేంద్ర మంత్రితో చర్చించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్ నగరంలో ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోను మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ సజావుగా సాగాలనే ఉద్దేశ్యంతోనే మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం వివరించారు. ప్రస్తుతం ఫేజ్-1 ప్రభుత్వం పరిధిలో ఉండడంతో విస్తరణ సులువవుతుందన్నారు. హైదరాబాద్‌లో మెట్రో రైలు నెట్‌వర్క్‌ను విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఫేజ్-2లో ఏడు కారిడార్లతో మొత్తం 122.9 కి.మీ మేర విస్తరణకు, రూ. 38,595 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర డీపీఆర్‌ను ఇప్పటికే సమర్పించామని సీఎం తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్ట్‌ను భారత ప్రభుత్వం ? తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ గా చేపట్టేందుకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఆర్జీఐ ఎయిర్‌పోర్ట్ ,భారత్ ఫ్యూచర్ సిటీ కారిడార్‌ను మెట్రో ఫేజ్-3గా చేపట్టాలని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో ఫేజ్-ఎఎఎ కిసంబంధించిన డీపీఆర్ ను ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. సమావేశంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి కె.శ్రీనివాస్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, హెచ్ఎంఆర్ఎల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (పట్టణ రవాణా) ఎన్.వి.ఎస్.రెడ్డి, ఢిల్లీ తెలంగాణ భవన్ ప్రత్యేకాధికారి సంజయ్ కుమార్, కేంద్ర ప్రభుత్వ పథకాల సమన్వయ కార్యదర్శి అద్వైత్ కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# వేటుకు వేళాయే

### బీజేపీ ప్రక్షాళనకు హైకమాండ్ సన్నాహాలు

### బెంగాల్ వ్యూహాన్ని అమలు చేసే యోచన

### పార్టీకి అందుబాటులో ఉండాలని ఆదేశాలు

### గ్రూపులు కట్టే లీడర్లకు సీరియస్ వార్నింగ్

### సోషల్ మీడియా ఖాతాలపైనా దృష్టి

### పీఎం మోదీ సభ తర్వాత ఫుల్ ఫోకస్



**హైదరాబాద్, మే 6సిరి న్యూస్:** తెలంగాణలో పార్టీ బలోపేతంపై బీజేపీ అగ్రనాయకత్వం దృష్టి కేంద్రీకరించినట్టు సంకేతాలు వస్తున్నాయి. బెంగాల్‌లో అమలు చేసిన వ్యూహాన్ని ఇక్కడా ప్రయోగించి, రాష్ట్రంలో అధికారాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అంతర్గతంగా మార్పులు తీసుకువచ్చి, కేడర్‌ను క్రమబద్ధీకరించే దిశగా హైకమాండ్ కసరత్తు చేస్తున్నట్టు సమాచారం. పార్టీ కోసం కష్టపడే నేతలను గుర్తించి, వారికి బాధ్యతలు అప్పగించే విధానాన్ని అమలు చేయాలని యోచిస్తున్నారు. కేవలం హోదా కోసం కొనసాగుతున్న వారిని పక్కన పెట్టే చర్యలు మొదలయ్యే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. బెంగాల్ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించిన సునీల్ బన్సల్, భూపేంద్ర యాదవ్‌లకు తెలంగాణ వ్యవహారాలపై బాధ్యతలు అప్పగించే అవకాశముందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

### షో లీడర్లకు వార్నింగ్

ప్రచారం వరకు పరిమితమైపోయిన నేతలపై కఠిన నిర్ణయాలు తీసుకునే సూచనలు కనిపిస్తున్నాయి. సోషల్ మీడియాలో మాత్రమే చురుకుగా ఉండే వారికి ప్రాధాన్యం తగ్గించి, నేలస్థాయిలో పని చేసే వారికే అవకాశాలు కల్పించే విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్నారు. నియోజకవర్గాల్లో ప్రజలతో మమేకమయ్యే నేతలకే పదవులు కట్టబెట్టే దిశగా ఆలోచన సాగుతోంది. నేతల మధ్య సమన్వయం లోపించడంతో గతంలో పలు ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాలేదని అగ్రనాయకత్వం అంచనా వేస్తున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో అంతర్గత విభేదాలను తగ్గించి, ఒకే దిశలో పార్టీని నడిపించే ప్రయత్నాలు ముమ్మరమవుతున్నాయి.

### గ్రూపులు కడితే పక్కన పెట్టుడే

పార్టీలో వర్గపోరు నియంత్రణకు కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఒకరిపై మరొకరు ఆరోపణలు చేస్తూ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే నేతలపై కట్టడి విధించాలనే యోచనలో ఉన్నారు. జిల్లాల స్థాయిలో బాధ్యతలు అప్పగించి, పనితీరు ఆధారంగా భవిష్యత్ అవకాశాలు ఇవ్వాలనే విధానం అమలు చేయనున్నట్టు సమాచారం. పనితీరు ఆధారంగానే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్లు కేటాయించే అవకాశం ఉందని, అదే పాత ధోరణి కొనసాగిస్తే అవకాశాలు దూరమయ్యే పరిస్థితి ఉంటుందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

### కేంద్ర పథకాలపై మరింత ప్రచారం

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, విడుదల చేసిన నిధులపై ప్రజల్లో అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ నిర్ణయించినట్టు తెలుస్తోంది. గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించి కేంద్ర సహకారాన్ని వివరించే ప్రయత్నం చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వాల ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు ఇంటింటికీ వెళ్లే ప్రణాళిక సిద్ధమవుతోంది.త్వరలో జరిగే ప్రధాని సభను భారీగా నిర్వహించి పార్టీ శక్తిని ప్రదర్శించాలనే లక్ష్యంతో ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆ సభ తర్వాత ఎన్నికలపై పూర్తి దృష్టి పెట్టి కార్యాచరణను వేగవంతం చేయాలని పార్టీ నేతలు భావిస్తున్నారు.

# కాంగ్రెస్‌ది 'దగా' రైతు మేళా.. డిక్లరేషన్ ఒక బోగస్ పత్రం



- ఎకరాకు రూ. 15 వేల భరోసా ఏమైంది?
- రాహుల్, రేవంత్ రైతులను వంచించారు..
- రుణమాఫీ నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

**వరంగల్, మే 6 సిరి న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రైతు డిక్లరేషన్ కేవలం ఒక 'బోగస్ పత్రం' అని, డిక్లరేషన్ పేరిట రైతులకు చిత్తు కాగితం ఇచ్చి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ దారుణంగా వంచించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. హనుమకొండలో బుధవారం నిర్వహించిన 'రైతు సంగ్రామ సదస్సు'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ కరోనా కంటే డేంజర్ అని, ప్రజలు ఆ పార్టీకి 'పిండం' పెడితేనే రైతులకు న్యాయం జరుగుతుందని సంచలన వ్యాఖ్యలు చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో నాడు రాహుల్ గాంధీ 34 హామీలు ఇచ్చారని, అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఒక్కటి కూడా అమలు కాలేదని కేటీఆర్ విమర్శించారు. "రైతు భరోసా ఎకరాకు రూ. 15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు? రైతుకూలీలకు ఇస్తామన్న రూ. 12 వేలు, కౌలు రైతులకు రూ. 14 వేలు ఏమయ్యాయి?" అని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ నేతలు కనిపిస్తే రైతులు దండం పెట్టడం ఆపి, కాలర్ పట్టుకుని హామీల గురించి ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రభుత్వం నిర్వహిస్తున్నది 'మెగా రైతు మేళా' కాదు.. 'దగా రైతు మేళా' అని ఎద్దేవా చేశారు. రుణమాఫీ పేరుతో ప్రభుత్వం రైతులను అప్పుల ఊబిలోకి నెట్టిందని కేటీఆర్ మండిపడ్డారు. రూ. 50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి, కేవలం రూ. 12 వేల కోట్లతో చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. "రాష్ట్రంలో ఏదైనా ఒక ఊరిలోనైనా రుణమాఫీ సంపూర్ణంగా జరిగిందని నిరూపిస్తే, నేను వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. ఈ సవాల్‌ను రేవంత్ రెడ్డి లేదా తుమ్మల నాగేశ్వరరావు స్వీకరిస్తారా?" అని సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి 'ఎనుముల' రేవంత్ కాదు.. 'ఎగవేతల' రేవంత్ అని, ఆయన ఒక రెగ్యులర్ సీఎం కాదు.. ఢిల్లీ దయతో ఉన్న 'రెన్యూవల్ సీఎం' అని సెటైర్లు వేశారు.

## రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దు

కాంగ్రెస్ 'రాబంధు' పాలనలో వెయ్యి మందికి పైగా రైతులు బలయ్యారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. "రైతు సోదరులారా.. గుండె ధైర్యం కోల్పోవద్దు, ఆత్మహత్యలకు పాల్పడవద్దు. రెండేళ్లలో ఈ రాబంధుల రాజ్యం పోయి, మళ్లీ రైతుబంధు కేసీఆర్ రాజ్యం వస్తుంది" అని ధీమా వ్యక్తం చేశారు. చనిపోయిన ప్రతి రైతు కుటుంబానికి ప్రభుత్వం రూ. 10 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సదస్సులో తీర్మానం చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతుల కోసం రూ. 5 లక్షల కోట్లు ఖర్చు పెట్టి వారిని రాజులను చేశారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుబంధు ఆపేసి, ఆ పైసలను రాహుల్ గాంధీకి కప్పం కడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పుడు రైతుల బంధువు కాదు.. 'రాహుల్ బంధు' నడుస్తోందని విమర్శించారు. రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యేల కొనుగోలు తెలుసు కానీ.. ధాన్యం కొనుగోలు తెలియదని, బస్తాల్లో డబ్బులు మోయడం తెలుసు కానీ.. యూరియా బస్తాలు ఇవ్వడం తెలియదని ఎద్దేవా చేశారు. "తాలు తీస్తే రైతులు నీ తోలు తీస్తారు.. మక్కలు కొనకపోతే నీ ప్రభుత్వం వెయ్యి ముక్కలవుతుంది" అని సీఎంను హెచ్చరించారు. రైతులకు అండగా ఉండాలని, కాంగ్రెస్ వంచనను ఎండగట్టాలని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.



# రాహుల్, రేవంత్‌పై వ్యాఖ్యలు కేటీఆర్ క్షమాపణలు చెప్పాలి

### మంత్రి సీతక్క డిమాండ్

**హైదరాబాద్, మే 6 సిరి న్యూస్:** కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు. వరంగల్ వేదికగా కెటిఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిజానికి రైతులను బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. బీఆర్ఎస్ హయాంలో పూర్తి రుణమాఫీ జరగలేదు. నాలుగు విడతలతో రైతులను ఇబ్బందులకు గురిచేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు. కానీ, ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చింది. కేసీఆర్ పంట బోనస్ హామీ నెరవేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తోంది. రైతు బంధు నిధుల్లో బీఆర్ఎస్ తీవ్ర జాప్యం చేసింది. మా ప్రభుత్వం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు విడుదల చేసింది' అని మంత్రి సీతక్క తెలిపారు. ఫామ్ హౌస్ పాలనలో రైతులు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం కట్టుబడి పనిచేస్తోంది. ప్రజల్లో తిరుగుతున్నాం.. ఫారిన్ టూర్లలో కాదు. సమ్మక్క-సారలమ్మ ఆలయంపై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేశారు. కమిషన్ల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలి. లేకుంటే అదే ప్రజలు బుద్ధి చెప్తారు' అని సీతక్క వెల్లడించారు.

# ధాన్యం కొనుగోళ్లపై బీఆర్ఎస్ విష ప్రచారం

- 141 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా
- 95 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యం
- రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలు
- ఇప్పటికే 17.28 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ
- పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి



**హైదరాబాద్, మే 6:** ధాన్యం కొనుగోలు విషయంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తూ.. రైతులను ఆందోళనకు గురిచేయడంపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు అంశంపై ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేస్తూ, రైతులను అయోమయానికి గురిచేయడానికి ప్రయత్నిస్తోందన్నారు. తమ ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యాన్ని సేకరిస్తోందని, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. 'మా ప్రభుత్వం రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తోంది. ఈ రబీలో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. దాదాపు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. ఇందులో భాగంగా 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం 2.63 లక్షల టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం అకాల వర్షాలు, తీవ్రమైన ఎండల (హీట్ వేవ్) నుంచి ధాన్యాన్ని, రైతులను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు, ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది' అని మంత్రి ఉత్తమ్ అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఏం చేయాలి అనేది కూడా అధికారులకు సూచనలు చేశామని అన్నారు. ప్రతి కొనుగోలు సెంటర్లలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని.. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సివిల్ సప్లై భవన్ లో కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి రోజు వెదర్ అలర్ట్ అన్ని కొనుగోలు సెంటర్లకు అందిస్తున్నామని..తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో ఎక్కువ కొనుగోలు సెంటర్ల ను ఏర్పాటు చేశామని... బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కంటే కాంగ్రెస్ హయంలో ఎక్కువ మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఏ రైతుకు ఇబ్బంది వచ్చిన కంట్రోల్ సెంటర్ కు పిర్యాదు చేయొచ్చని అన్నారు. కేటీఆర్ ధాన్యం కొనుగోలు విషయంలో అవగాహన రహితంగా మాట్లాడుతున్నారని.. బీఆర్ఎస్ కు ఇప్పటికే ప్రజలు బొంద పెట్టారని మంత్రి ఉత్తమ్ అన్నారు.

# ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ

### ప్రభుత్వం మౌనంగా ఉండడం సరికాదు

### రౌండ్ టేబులు సమావేశంలో కవిత



**హైదరాబాద్, మే 6 సిరి న్యూస్:** ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. విద్య ద్వారానే సమానత్వం, స్వేచ్ఛ సాధ్యమని కవిత అన్నారు. 'నాణ్యమైన విద్య – ఫీజుల నియంత్రణ'పై ఆమె రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాల భాధ్యతేనని నమ్మిన ప్రభుత్వాలు ఉండాలన్నారు. ఫీజులు ఎంత పెంచినా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటామంటే కుదరదని చెప్పారు. ఇప్పుడున్న చాలా విద్యాసంస్థలు వ్యాపార ధోరణితో ఉన్నవేపపి, వాటిలో రాజకీయ నాయకులకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయన్నారు. . రాజకీయ నాయకులకు విద్యాసంస్థలు ఉండటమనేది సరైనదేనా మనం ఆలోచించాలి. అదే విధంగా ఫీజుల దోపిడీకి ఇప్పుడే పరిష్కారం కావాలని అన్నారు. తెలంగాణ వచ్చాక ఫీజుల నియంత్రణ కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తిరుపతిరావు కమిషన్ వేసింది. ఆ కమిషన్ అధ్యయనం చేసి రిపోర్టు కూడా ఇచ్చింది. కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. గురుకులాలు ఏర్పాటు చేశామని.. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని పట్టించుకోబోమంటే కుదరదు. మన రాష్ట్రంలో 64 లక్షల మంది విద్యార్థులు ఉంటే 65 నుంచి 75 శాతం వరకు ప్రైవేటు స్కూళ్లలోనే చదువుతున్నారు. ఈ ప్రభుత్వం కచ్చితంగా కార్పొరేట్ స్కూళ్ల దోపిడీని నియంత్రించాలి. ఇందుకు సంబంధించిన జీవోను తక్షణమే ఇవ్వాలి. గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా చర్యలు తీసుకోవాలి. ఈ ముఖ్యమంత్రి ప్రైవేట్ స్కూల్ ఓపెనింగ్‌లకు వెళ్తూ ఏం సందేశం ఇస్తున్నట్లు? ప్రైవేట్ విద్యాసంస్థలను దోపిడీని ముఖ్యమంత్రే ప్రోత్సహిస్తున్నట్లా అని కవిత ప్రశ్నించారు.

# గాలివాన బీభత్సం

### విద్యుత్ పునరుద్ధరణకు గ్రామస్థుల డిమాండ్

**సిద్దిపేట, మే 6 సిరి న్యూస్** గాలి వాన బీభత్సం సృష్టించడంతో జన జనజీవనం అతల కుతలమైంది. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం రాత్రి గాలి వాన బీభత్సం సృష్టించడంతో చేతికి వచ్చిన వరి పంట నేల వాలింది. విద్యుత్ స్తంభాలు గాలివానకు కుప్పకూలాయి. రాత్రి నుంచి ఇప్పటివరకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో గ్రామాలు అంధకారంలో ఉన్నాయి. భారీ గాలివాన రావడంతో కొత్తపల్లి,టేంకంపేట, రాంసాగర్ గ్రామాలకు వెళ్లే రహదారిపై భారీ వృక్షాలు రోడ్డుకు అడ్డంగా పడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. 11కేవి విద్యుత్తు స్తంభాలు గాలివానకు కిందపడి పోవడంతో పెను ప్రమాదం తప్పింది. మండల కేంద్రంలో గాలివానకు రేకుల షెడ్లు ఎగిరి రోడ్డుపై పడ్డాయి. వందల ఎకరాల్లో వరి పంట చేతికి వచ్చిన సమయంలో నేలరాడంతో రైతులకు నష్టం జరిగింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ అధికారులు గ్రామాల్లో తిరుగుతూ విద్యుత్ పునరుద్ధరణ కోసం చర్యలు తీసుకుంటున్నారు. కొత్తపల్లి సర్పంచ్ శ్యామల ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో రోడ్డుపై ఉన్న భారీ వృక్షాలను తొలగించి రాకపోకలను సరి చేశారు. పలు గ్రామాల్లో గాలివాన బీభత్సం సృష్టించడంతో మండల వ్యాప్తంగా పంటలకు నష్టం వాటిల్లింది. విద్యుత్ సరఫరా లేకపోవడంతో మండల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరంతున్నారు.



# రేషన్ షాపుల ద్వారా జొన్న, మొక్కజొన్న పంపిణీ


### బహిరంగ మార్కెట్‌లో వేలానికి ఇక స్వస్తి

### మొక్కజొన్న, జొన్న రైతులకు ప్రభుత్వం అండ



**హైదరాబాద్, మే 6 సిరి న్యూస్:** రాష్ట్రంలోని అన్నదాతలకు ప్రభుత్వం మరోసారి భరోసానిచ్చింది. మొక్కజొన్న, జొన్న పంటలకు మద్దతు ధర కల్పించడమే కాకుండా, సేకరించిన ధాన్యాన్ని మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు రేషన్ దుకాణాల ద్వారా నేరుగా పేద ప్రజల చెంతకు చేర్చేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. రైతుల నుంచి కొనుగోలు చేసిన ఈ పంటలను బహిరంగ మార్కెట్‌లో వేలం వేసి మధ్యవర్తులకు లాభం చేకూర్చకుండా, సివిల్ సప్లై శాఖ ద్వారా రేషన్ షాపుల లో పంపిణీ చేయాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.పంట పండించిన రైతు నష్టపోకూడదనే ఉద్దేశంతో మొక్కజొన్న, జొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే ప్రజలకు ఈ పౌష్టికాహారాన్ని అందించాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. సాధారణంగా ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్‌లో వేలం వేస్తుంది. దీన్ని అదునుగా తీసుకుని మధ్యవర్తులు తక్కువ ధరకే దక్కించుకుని లాభపడుతుంటారు. ఈ దోపిడీకి అడ్డుకట్ట వేస్తూ, సేకరించిన ధాన్యాన్ని ప్యాకింగ్ చేయించి నేరుగా ప్రజలకు తక్కువ ధరకు పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. 'ధాన్యం కేవలం మార్కెట్ సరుకుగా మిగిలిపోకూడదు.. అది పేదవాడి ఆకలి తీర్చి, పౌష్టికాహారంగా మారాలి' అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల కేవలం సామాన్య ప్రజలకే కాకుండా, సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే వేలాది మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించేలా మొక్కజొన్న, జొన్నల సరఫరాకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే సంక్షోభంలో ఉన్న పౌల్ట్రీ రంగాన్ని ఆదుకునేందుకు మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు పౌల్ట్రీ రైతులకు అవసరమైన మేరకు కూడా సరఫరా చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ వినూత్న నిర్ణయం పట్ల రైతులు, సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణాలో పలు కార్పొరేషన్ ఛైర్మెన్ల భర్తీ




**మొదటిపేజీ తరువాయి**

బ్రాహ్మణ సంక్షేమ పరిషద్ కు ఛైర్మెన్ గ బస్వరాజు శ్రీనివాస్,వైస్ ఛైర్మెన్ గా పొన్నాడ సుబ్రమణ్య ప్రసాద్,వాషెర్మెన్ కో ఆపరేటివ్ కార్పొరేషన్ కు డాక్టర్ దాసరిరాజు అజయ్ కుమార్,బంగారు బాబు,గీత పారిశ్రామిక సహకార సంఘము కు మోత్కూరి చంద్రశేఖరగౌడ్,కేసం నాగరాజు గౌడ్,పెరికె సహకార సంఘము కు దొంగరి వెంకటేశ్వర్లు,బుడగం శ్రీనివాస్,మీరా సహకార కార్పొరేషన్ కు సంగా వెంకటరాజం , లక్ష్మి నారాయణ,వాల్మీకి బోయ సహకార కార్పొరేషన్ కు గట్టు తిమ్మప్ప,బోయ నగేష్,మున్నూరు కాపు సహకార కార్పొరేషన్ కు బొమ్మ శ్రీరామ్, అల్లం భాస్కర్,యాదవ సహకార కార్పొరేషన్ కు రఘునాథ్ యాదవ్,గజ్జి భాస్కర్ యాదవ్,వడ్డెర సహకార కార్పొరేషన్ కు గుంజే రేణుక నారాయణ,బత్తుల వెంకటేష్,హ్యాండ్లూమ్ అబివృద్ధి కార్పొరేషన్ కు దుడెం వెంకటరమణ, జక్కుల అనిత,కమ్మ కార్పొరేషన్ కు బండి రమేష్, పరుచూరి మురళి, పద్మశాలి సహకార కార్పొరేషన్ కు గూడూరి శ్రీనివాస్,వెలమ కార్పొరేషన్ కు జువ్వాడి నర్సింగరావు,తెలంగాణ గోట్ డెవలప్మెంట్ సహకార కార్పొరేషన్ కు కొల్లే సరితా,తెలంగాణ బట్రాజ్ సహకార కార్పొరేషన్ కు చ బాలరాజ్,తెలంగాణ లైవ్ స్టాక్ ఏజెన్సీ కి చరణ్ కౌశిక్ యాదవ్ లను నామినెటే చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.తెలుగు అకాడమీ ఛైర్మెన్ గా ప్రొఫెసర్ వెంకట నారాయణను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.



సంపాదకీయం

# ప్రజల ఆకాంక్షలను బీజేపీ గౌరవించాలి!

ప్రజాస్వామ్యంలో నిరంకుశంగా ఉంటామంటే కుదరదు. ప్రజలు ఎన్నుకుంటే నేతలు.. లేదంటే అంతే సంగతులు. భారత ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజ్యాంగ బద్దంగా ఉండాల్సిందే. కాదూకూడదంటే... కుదరదు. ఇటీవల ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసి.. ఫలితాలు కూడా వచ్చేశాయి, బెంగాల్లో బిజెపి అధికారం చేపట్టబోతోంది. తమిళనాడులో నటుడు విజయ్ స్థాపించిన టివికె పార్టీ అధికారం దక్కించు కుంది. ఇంతవరకు ఇవే పెద్ద మార్పులు. కేరళలో ఎల్‌డిఎఫ్ స్థానంలో యూడిఎఫ్ అధికారం కైవసం చేసుకుంది. అసోం, పాండిచ్చేరిల్లో పాత ప్రభుత్వాలే కొత్తగా కొలువుదీర బోతున్నాయి. ఈ క్రమంలో బెంగాల్లో గత పదేహేనేళ్ల మమతా బెనర్జీ పాలనలో అనేక అరాచకాలను చూశాం. తానూ బంగ్లాదేశ్‌లో లాగా ఓ దేశానికి రాణిని అని భ్రమిశారు. అడ్డూ అదుపులేకుండా ఆరాచకాలకు తెలేపారు. చొరబాటుదార్లకు గేట్లు తెరిచారు. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇచ్చి వారిని పర్మినెంట్‌గా ఓటర్లను చేశారు. కానీ సర్ ప్రక్రియతో ఆమె ఆటలు సాగలేదు. అలాగే ఆమె తీరుతో ప్రజల్లో గూడుకట్టుకున్న ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఓట్ల రూపంలో తమ తీర్పును తెలిపారు. 95 శాతం మంది, అందులో మహిళల క్యూలు కట్టి మమతను ఓడించారు. ప్రజల తీర్పును గౌరవించాల్సిన మమతా బెనర్జీ తాను ఓడిపోలేదని, రాజీనామా చేయలనని, బిజెపి వందసీట్లు చోరీ చేసిందని దగుల్బాజీ మాటలు మాట్లాడారు. అసోం, బెంగాల్లో ఓట్ చోరీ జరిగిందని రాహుల్ కూడ వంతపాడారు. మరి తమిళనాడు, కేరళలో ఓట్ చోరీ ఎదుకు జరగలేదో రాహుల్ చెప్పాలి. రాహుల్ ఓట్ చోరీ పేరుతో ఇంకా నాటకాలు ఆడితే ప్రజలు క్షమించరని గుర్తించాలి. విపక్షనేత కూడా మతిభ్రమించి మాట్లాడడం అలవాటు చేసుకున్నారు. మమత బెనర్జీ తాను ఇండియాలో ఉన్న వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేశానని అనుకోవడం లేదు. బంగ్లాదేశ్‌లాగా తనది కూడా స్వతంత్ర రాజ్యం అనుకుంటున్నారు. అందుకే రాజ్యంగం విలువ తెలియకుండా మాట్లాడుతున్నారు .ఆ రాజ్యంగమే ఆమెను 15 ఏళ్లపాటు సిఎంగా మోసిందని గుర్తించడం లేదు. ఓటమితో మమతలో అసహనం పెరిగింది. ఏం మాట్లాడాలో తెలియడం లేదు. రాహుల్ ఓట్‌చోరీని సీట్ల చోరీతో పోల్చి మాట్లాడారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ కుట్రలతోనే గెలిచిందని మమతా బెనర్జీ అంటున్నారు. బీజేపీకి ఈసీ ఏజెంట్‌గా మారిందని ఆక్షేపణ తెలిపారు. ఈ ఎన్నికలో ప్రధాన విలన్ ఎన్నికల సంఘమేనని విమర్శలు గుప్పించారు. 100పైగా సీట్లు లూటీ చేశారని, తాను ఎన్నికల్లో ఓడిపోలేదని చెప్పారు. అందువల్ల తాను రాజీనామా చేసే ప్రసక్తి కూడా లేదన్నారు. రాజ్‌భవన్‌కు వెళ్లనని, రాజీనామా చేయమని తనను ఎవరూ ఒత్తిడి చేయలేరని స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి మీడియా సమావేశంలో మంగళవారం నాడు మమతాబెనర్జీ మాట్లాడుతూ..రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. రాజీనామా చేయకుంటే బర్తరఫ్ చేస్తారని అసోం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ గట్టిగానే హెచ్చరించారు. 15 ఏళ్లపాటు ఇవిఎంలతోనే మమత గెలిచారు. ఇప్పుడేమో ..ఈ ఎన్నికల్లో విలన్‌గా ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహరించారు. బెంగాల్‌లో ఈవీఎంలను లూటీచేశారని ఆరోపించడం చూస్తే మతి భ్రమించిందనే అనుకోవాలి. ఉద్దేశ్య పూర్వకంగానే ఒక ప్లాన్ ప్రకారం తనను ఓడించారని, ఎన్నికల కమిషన్‌ను దుర్వినియోగపరిచి బీజేపీ విజయం సాధించిందని, తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి ఎన్నికలు చూడలేదని కూడా చెప్పుకొచ్చారు. కౌంటింగ్ సెంటర్లలో టీఎంసీ కార్యకర్తలను కొట్టారని, తనను 'సీఆర్‌పీఎఫ్ గూండాలు' పొత్తికడుపులో తన్ని కౌంటింగ్ సెంటర్ నుంచి గెంటేశారని తీవ్రారోపణలు చేశారు. ఎస్ఐఆర్ నుంచి 90 లక్షల ఓట్లను తొలగించా రనీ, కోర్టుకు వెళ్లడంతో 32 లక్షల ఓట్లు చేర్చారని, టీఎంసీని ఓడించేందుకు అన్నిరకాలుగా ఎత్తుగడలు పన్ని 100 సీట్ల వరకూ బీజేపీ లూటీ చేసిందని విమర్శించారు. నిజానికి గతంలో మమతా బెనర్జీ పకడ్బందీగా ఇవన్నీ చేశారు. మమతను సుప్రీం కూడా చీవాట్లు పెట్టింది. అయినా ఆమెలో మార్పు రాలేదు. ఆమెను 15 ఏళ్లు భరించడమే ఎక్కువ. ఇలాంటి నేతలు ఉన్నందుకు సిగ్గుపడాలి. ఉమ్మడిగా పోరాటం కోసం తాను 'ఇండి' కూటమిలోనే తాను కొనసాగుతానని కూడా స్పష్టం చేశారు. అందుకేనేమో రాహుల్ కూడా ఆమె పట్ల సానుభూతి ప్రకటించారు. కేరళ, తమిళనాడు తప్ప అంతా ఓట్ చోరీ జరగిందని పాత ఆవుకథను మళ్లీ పదేపదే చెప్పారు. నిజానికి పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళం రాష్ట్రాల్లో పాలక పార్టీల, కూటములను ప్రజలు ఓడించి మార్పును కోరుకున్నారు. దేశంలో ఎక్కడా ఉనికిని పెంచుకోలేక పోయిన కాంగ్రెస్‌కు కేరళంలో గెలుపు కొత్త ఊరటనిచ్చేదిగా ఉంది. కేరళంలో వరుసగా రెండు తడవలు అసాధారణంగా గెలిచిన వామపక్ష ప్రజాతంత్ర సంఘటన (ఎల్‌డిఎఫ్) ప్రభుత్వం ఓడిపోవడం అన్నది క ఊడా ప్రజలు కోరుకున్న మార్పులో భాగమే. అంతే తప్ప కాంగ్రెస్ మీద ప్రేమతో కాదు. ఇకపోతే తమిళనాడు ఫలితం అనూహ్యం. ప్రముఖ సినీ నటుడు విజయ్ కొత్తగా పెట్టిన టివికె పార్టీకి వందకుపైన సీట్లొచ్చాయి. మరికొందరిని కలుపుకొని ఆయనే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. మరి ఇక్కడ బిజెపి ఓటు చోరీ చేయలేకనా అన్నది మమతా బెనర్జీ చెప్పాలి. రెండేళ్ల కింద జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డిఎంకె కూటమి క్లీన్ స్వీప్ చేసింది. అంతలోనే డిఎంకెపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడానికి రాజకీయ సమీకరణాలు, సామాజిక అంశాలు ప్రముఖంగా పని చేశాయని అర్థమవుతుంది. బిజెపి ఎంతగా పాకులాడినా తమిళనాట ప్రాంతీయ పార్టీలనే ప్రజలు ఆదరించారు. పశ్చిమబెంగాల్‌లో మమత పార్టీ టిఎంసి అవినీతిమయమైంది. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో, శాంతి భద్రతలను పరిరక్షించడంలో ఘోరంగా విఫలమైంది. బంగ్లాదేశ్ నుంచి అక్రమ చొరబాటు అంశాన్ని రాజకీయంగా ఉపయోగపెట్టుకుంది. ఇవన్నీ మరచిన మమత తానేదో పునీతురాలినని చెప్పుకోవడం, సిఎంగా రాజీనామా చేయనని ప్రకటించుకోవడం అహంకారంతో కూడిన అవివేకానికి నిదర్శనం. అలా చేస్తే బర్తరఫ్ చేయడం తప్ప మరోమార్గం ఉండదు.

# 9న బెంగాల్ కేబినేట్ ప్రమాణం

- సీఎం అభ్యర్థిపై సమాలోచనలు
- ప్రమాణస్వీకారానికి భారీగా ఏర్పాట్లు



**కోల్‌కతా, మే 6 :** పశ్చిమ బెంగాల్‌లో స్పష్టమైన ఆధిక్యం సాధించడంతో భారతీయ జనతా పార్టీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుంది. ముఖ్యమంత్రిగా ఎవరు బాధ్యతలు చేపట్టనున్నారనే అంశంపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి. వారిలో ఒకరిని ఎంపిక చేసేందుకు ఆ పార్టీ అగ్ర నాయకత్వం రాష్ట్రానికి చెందిన కీలక నేతలతో వరుసగా చర్చలు జరుపుతోంది. దీనిపై కసరత్తు జరుగుతుండగానే 9న ప్రమాణ స్వీకార ఏర్పాట్లు సాగుతున్నారు. బెంగాల్ నేత ఎంపికకు పరిశీలకుడిగా కేంద్రహోంమంత్రి అమిత్ షా రానున్నారు. అందుకే మే 9వ తేదీ శనివారం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుందని ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య బుధవారం కోల్‌కతాలో ప్రకటించారు. ఉదయం10 గంటలకు మహానగరంలోని ప్రతిష్టాత్మక బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. గురువారం సాయంత్రం కోల్‌కతాలో శాసనసభా పక్ష సమావేశం జరుగుతుందని సమిక్ భట్టాచార్య తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభా పక్ష నేతను పార్టీ ఎమ్మెల్యేలు అంతా కలిసి ఎన్నుకుంటారని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, పలువురు కేంద్రం మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్డీయే నాయకులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. కార్యక్రమానికి పార్టీ సీనియర్ నేతలతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరవుతారని పార్టీ నేతలు చెబుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా కొలువుదీరనున్న మంత్రి వర్గంలో దాదాపు 24 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు ఉన్నాయని రాష్ట్ర నాయకత్వం చెబుతుంది. మరోవైపు ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాట్లపై ప్రభుత్వ ఉన్నతాధికారులు ఇప్పటికే దృష్టి కేంద్రీకరించారు.

# తమిళనాడులో ప్రభుత్వ ఏర్పాటుపై వీడని ఉత్కంఠ!



- విజయ్‌కు షాక్ ఇచ్చిన గవర్నర్..
- సంఖ్యాబలం చూపిస్తేనే అనుమతి
- 118 మార్కును చేరుకోవడంలో టీవీకే తిప్పలు
- మద్దతు లేఖలపైనే ఆశలు

**చెన్నై:** టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ షాక్ ఇచ్చారు. తగినంత మెజారిటీ చూపించలేకపోవడంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో తక్షణం ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతోంది. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను విజయ్ కలుసుకున్నారు. కాంగ్రెస్ మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని, పలు పార్టీలు కూడా తమతో చేతులు కలుపనున్నాయని గవర్నర్‌కు విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం అనంతరం అసెంబ్లీలో బలపరీక్ష నిరూపించుకుంటానని విజయ్ వివరించినట్టు తెలుస్తోంది. అయితే విజయ్ వివరణతో గవర్నర్ సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేల బలం అవసరం కాగా, కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి టీవీకే వద్ద ప్రస్తుతం 112 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. విజయ్ రెండు సీట్లలో గెలవడంతో ఒక సీటును వదులుకోవడం అనివార్యం. దీంతో టీవీకే చేతిలో 107 మంది సభ్యుల బలం మాత్రమే ఉన్నట్టయింది. కాంగ్రెస్ బలం కూడా కలిపితే టీవీకే బల నిరూపణకు మరో 6 మంది ఎమ్మెల్యేలు అవసరం. ఏఐడీఎంకే 47 సీట్లలో గెలవగా, అందులోని ఒకవర్గం టీవీకే వైపు మొగ్గుచూపుతోంది. పీఎంకే-4, ఐయూఎంఎల్-2, సీపీఐ-2, సీపీఎం-2, డీఎండీకే, ఐఎంఎంకే చెరో సీటు కలిగి ఉన్నాయి. టీవీకేకు చిన్న పార్టీల నుంచి మద్దతు లభించే అవకాశాలు బలంగానే ఉన్నాయి. అయితే అధికారికంగా మద్దతు ఇస్తేనే సంఖ్యాబలాన్ని విజయ్ చూపించుకునే అవకాశం ఉంటుంది.

# నేడు బీహార్ కేబినేట్ విస్తరణ

మంత్రివర్గంలో నితీశ్ తనయుడు నిశాంత్



**పాట్నా, మే 6:** బీహార్‌లో ఈనెల 7న గురువారం కీలక మంత్రివర్గ విస్తరణ జరుగనుంది. గాంధీ మైదానంలో పెద్దఎత్తున ప్రమాణస్వీకార కార్యాక్రమానికి ఏర్పాట్లు జరుగుతున్నారు. బిహార్ మాజీ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ తనయుడు నిశాంత్ కుమార్ మంత్రివర్గంలో చేరే అవకాశం ఉంది. జేడీయూ నేతలు మంగళవారం రాత్రి జరిపిన సమావేశంలో ప్రభుత్వంలో చేరాలని నిశాంత్‌ను ఒప్పించినట్టు తెలుస్తోంది. ఢిల్లీ నుంచి పాట్నా వచ్చిన కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ సహా, జేడీయూ నేతలు ప్రస్తుతం 7 సర్క్యులర్ రోడ్డులోని నితీశ్ కుమార్ నివాసంలో సమావేశం జరిపారు. ఈ సమావేశంలో మంత్రుల తుది జాబితాను ఆమోదించనున్నట్టు తెలుస్తోంది. చాలాకాలంగా యాక్టివ్ పాలిటిక్స్‌కు దూరంగా ఉంటున్న నిశాంత్ ప్రభుత్వంలో చేరేందుకు కూడా తొలుత నిరాకరించారు. అయితే మంగళవారంనాడు జరిగిన జేడీయూ సమావేశంలో సీనియర్ నేతలు ఆయనను ప్రభుత్వంలో చేరేందుకు ఒప్పించినట్టు తెలిసింది. ప్రభుత్వంలో ఆయన చేరడం పార్టీకి, రాష్ట్రానికి కూడా కీలకమని నచ్చచెప్పినట్టు సమాచారం. నిశాంత్ ప్రస్తుతం ప్రజాసమస్యలు తెలుసుకునేందుకు, నితీశ్ హయాంలో జరిగిన అభివృద్ధి పనుల ఫీడ్‌బ్యాక్‌ను సేకరించేందుకు పలు జిల్లాల్లో 'బిహార్ గుడ్‌విల్ యాత్ర' జరుపుతున్నారు. ఆయన గత మే 8న లాంఛనంగా జేడీయూలో చేరారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా ఆయనకు సభ్యత్వాన్ని అందజేశారు. కాగా, బిహార్ మంత్రివర్గ విస్తరణలో 27 మందికి చేటు కల్పించనున్నారు. బీజేపీ నుంచి 12 మంది, జేడీయూ నుంచి 11 మంది, ఎల్‌జేపీ (రామ్‌విలాస్) నుంచి ఇద్దరు, హెచ్ఏఎం, ఆర్ఎల్ఎస్‌పీ నుంచి చెరొకరికి మంత్రివర్గంలో చోటు కల్పించనున్నారు.

# ఏడేళ్ల బాలుడి హత్యాచారం

యూపిలో దారుణ ఘటన

దుండగుడిని కాల్చి చంపిన పోలీసులు

**లక్నో, మే 6:** ఓ కామాంధుడిని ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు కాల్చి చంపేశారు. ఏడేళ్ల బాలుడిపై హత్యాచారం కేసులో ఎన్‌కౌంటర్ చేశారు. పక్కా సమాచారంతో నిందితుడిని పట్టుకునేందుకు వెళ్లగా పోలీసులపై దుండగుడు కాల్పులకు తెగపడ్డాడు. ఆత్మరక్షణ కోసం పోలీసులు ఎదురుకాల్పులు జరపగా కామాంధుడు హతమయ్యాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపుతోంది. మంగళవారం నాడు హర్దోయ్ జిల్లా మతియమౌలోని మొక్కజొన్న పొలంలో ఏడేళ్ల బాలుడి మృతదేహం లభ్యమైంది. చిన్నారిని అపహరించిన మెహనూర్ (32) అత్యాచారం చేశాడు. అనంతరం హత్య చేసి మృతదేహాన్ని అక్కడే పడేశాడు. ఈ నేరాన్ని లైంగిక దాడిగా కాకుండా డబ్బుల కోసం చేసిన కిడ్నాప్‌గా చిత్రీకరించేందుకు నిందితుడు ప్రయత్నించాడు. ఈ మేరకు దొంగిలించిన సిమ్ కార్డు సహాయంతో బాధిత కుటుంబానికి ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేశాడు. అయితే, వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మేరకు మెహనూర్‌పై రూ.50 వేల రివార్డును పోలీసులు ప్రకటించారు. అయితే, హర్దోయ్ జిల్లా మల్లావన్ ప్రాంతంలో నిందితుడు మెహనూర్ ఉన్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. అతన్ని పట్టుకునేందుకు స్థానిక పోలీసులు, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ సంయుక్త బృందాలు రంగంలోకి దిగాయి. నిందితుడు ఉన్న ప్రాంతానికి చేరుకుని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేశాయి. ఈ సందర్భంగా మెహనూర్ ఏకంగా పోలీసులపైకే కాల్పులకు తెగపడ్డాడు. కామాంధుడి దాడిలో సీనియర్ ఎస్ఓజీ అధికారి రాజేశ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారు. ఆత్మరక్షణ కోసం పోలీసులు కూడా ఎదురుకాల్పులు జరపగా.. మెహనూర్ ప్రాణాలు కోల్పోయినట్లు పోలీస్ సూపరింటెండెంట్ అశోక్ కుమార్ తెలిపారు. అతని మృతదేహం వద్ద రెండు తుపాకులు దొరికినట్లు వెల్లడించారు. నిందితుడిని కన్నౌజ్ జిల్లావాసిగా గుర్తించినట్లు చెప్పారు. అతనికి నేర చరిత్ర ఉందని.. పలు జిల్లాల్లో దాదాపు పన్నెండు కేసులు మెహనూర్‌పై నమోదైనట్లు ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు.





# సీఈసీ నియామకంలో సీజే తొలగింపు కేసు

విచారణ వాయిదా కుదరదన్న సుప్రీం

**న్యూఢిల్లీ, మే 6:** కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ నియామకాల ఎంపిక కమిటీల్లో భారత ప్రధాన న్యాయమూర్తి సభ్యత్వాన్ని తొలగించిన కేసుపై సుప్రీం కోర్టులో విచారణ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ వాయిదా వేయాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును కోరింది. కాగా ఈ అప్పీల్‌ను సర్వోన్నత న్యాయస్థానం తిరస్కరించింది. తాను 'శబరిమలలో మహిళల ప్రవేశం' కేసును పర్యవేక్షిస్తున్నందున ఈ కేసును కొద్ది రోజుల పాటు వాయిదా వేయాలని కేంద్రం తరఫు వాదిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా న్యాయస్థానాన్ని కోరారు. కాగా తుషార్ మెహతా అభ్యర్ధనను జస్టిస్ దీపాంకర్ దత్త తిరస్కరిస్తూ..ఈ పిటిషన్‌పై విచారణ అత్యంత ముఖ్యమైనదిగా పేర్కొన్నారు. చాలా రోజుల క్రితమే విచారణ తేదీని ఖరారు చేశామని.. ఇప్పుడు వాయిదా వేయడం కుదరదని స్పష్టం చేశారు. శబరిమల కేసును అసలు విచారించక పోవడమే మంచిదని మంగళవారం 9మంది న్యాయమూర్తుల ధర్మాసం చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. సీఈసీ, ఈసీ నియామకాల ఎంపిక కమిటీల్లో భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) స్థానంలో కేంద్ర మంత్రిని తీసుకునేందుకు ప్రతిపాదిస్తూ కేంద్రం చట్టం చేసింది. అయితే ఈ చట్టాన్ని దుర్వినియోగం చేసి కేంద్ర ప్రభుత్వం తమకు అనుకూలమైన అధికారులను ఎన్నికల అధికారులుగా నియమించుకునే అవకాశం ఉందని పలువురు ఆందోళన లేవనెత్తారు. ఈ చట్టం కింద జరిగిన నియామకాలను సవాల్ చేస్తూ.. సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ప్రస్తుతం వాటిపై విచారణ కొనసాగుతోంది.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో రాజ్యలక్ష్మీ దేవికి పీహెచ్‌డీ

**రామచంద్రపురం,(పటాన్చెరు), మే 6 (సిరి న్యూస్):**



గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, హైదరాబాద్‌కు చెందిన పరిశోధక విద్యార్థిని పి. రాజ్యలక్ష్మీ దేవికి పీహెచ్‌డీ పట్టా లభించింది. జీవక్రియ రుగ్మతల నిర్వహణలో గట్ మైక్రోబయోటా పాత్రపై ఆమె చేసిన పరిశోధనకు ఈ గౌరవం దక్కింది.ప్రోబయోటిక్స్‌తో కలిపి స్వల్ప శృంఖల కొవ్వు ఆమ్లాలు (ఎస్సీఎఫ్ఏలు) వాడటం ద్వారా స్థూలకాయం, టైప్-2 మధుమేహ నియంత్రణలో మెరుగైన ఫలితాలు లభిస్తాయని ఆమె అధ్యయనం వెల్లడించింది.ఆమె విజయాన్ని గీతం విశ్వవిద్యాలయం అధికారులు అభినందించారు.

# సంగారెడ్డి అదనపు కలెక్టర్ గా సంగీత బాధ్యతల స్వీకరణ

**కలెక్టరేట్ లో స్వాగతం పలికిన అధికారులు**

**సంగారెడ్డి, మే 06 (సిరి న్యూస్):**



సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా టి.ఎల్. సంగీత బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయ అధికారులు మరియు సిబ్బంది ఆమెకు ఘనస్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం రెవెన్యూ శాఖకు చెందిన పలువురు అధికారులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన తొలిరోజే అధికారులతో ఆమె సన్నిహితంగా పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా టి.ఎల్. సంగీత మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధిలో తనవంతు పాత్ర పోషిస్తానని, ముఖ్యంగా రెవెన్యూ పరిపాలనను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లాలోని పెండింగ్ రెవెన్యూ అంశాలను పరిష్కరిస్తూ, యంత్రాంగాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘునందన్ వ్యాఖ్యలు అర్థరహితం...

- పటాన్చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొల్కురి నరసింహారెడ్డి
- ఇందిరా, సోనియా కృషితో జిల్లాకు అభివృద్ధి
- మెట్రో హామీని నెరవేర్చాలి



**రామచంద్రపురం,(పటాన్చెరు), మే 6 (సిరి న్యూస్):**

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీలపై మెదక్ ఎంపీ రఘునందన్ రావు చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని సంగారెడ్డి జిల్లా ఐఎన్టీయూసీ, పటాన్చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొల్కురి నరసింహారెడ్డి విమర్శించారు. బుధవారం పటాన్చెరులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడాతూ.ఇందిరా గాంధీ మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన సమయంలో బీడీఎల్, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, మహీంద్రా & మహీంద్రా, ఆల్విన్ వంటి పరిశ్రమలు ఏర్పాటవడంతో వేలాది మందికి ఉపాధి లభించిందని తెలిపారు.అలాగే సోనియా గాంధీ యూపీఏ చైర్‌పర్సన్‌గా ఉన్న సమయంలో కంది ఐఐటీ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు, ఔటర్ రింగ్ రోడ్, మెట్రో రైలు, నిమ్జ్ వంటి ప్రాజెక్టులు ఏర్పడి ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రస్తుత సంగారెడ్డి జిల్లాకు అభివృద్ధి చేకూర్చాయని అన్నారు.ప్రస్తుతం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంలో నిరుద్యోగం పెరిగిందని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని విమర్శించారు. కంది ఐఐటీ వంటి విద్యాసంస్థలకు కనీస నిధులు కూడా కేటాయించలేదని, కొత్త పరిశ్రమలు తీసుకురాలేదని అన్నారు.ఇప్పటికైనా మెదక్ ఎంపీ రఘునందన్ రావు మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు మెట్రో రైలు విస్తరణ హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ పీసీసీ కార్యదర్శి మతిన్, యువరాజ్, శ్రీనివాస్, రతన్ తదితరులు పాల్గొన్నారు

# ముర్షద్ దర్గా 48వ ఉరుసు ఉత్సవాలు ఘనంగా

**మునిపల్లి, మే 6 (సిరి న్యూస్):**



మునిపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలోని ముర్షద్ దర్గా 48వ ఉరుసు ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దర్గాను సందర్శించిన మునిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్‌ను నిర్వాహకులు సన్మానించారు.కార్యక్రమంలో సర్పంచ్ ల్యాగాల అశోక్, ఉపసర్పంచ్ మొహియుద్దీన్, పంచాయతీ కార్యదర్శి నర్సింలు, నాయకులు ఏంపల్లి నాగిశెట్టి, చాంద్ పాషా పటేల్, సిహెచ్ ఈశ్వరయ్య, సిహెచ్ వీరేశం, గ్రామస్తులు, యువకులు, భక్తులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖలో 18 వేల ఉద్యోగాల భర్తీ

- త్వరలోనే మల్టీపర్పస్ ఏఎన్ఎం, నర్సింగ్ ఫలితాల విడుదల
- విద్యా, వైద్యం, మహిళా సాధికారతకు పెద్దపీట
- అంగన్వాడీల ఖాళీల భర్తీకి చర్యలు
- మంత్రి దామోదర్ రాజనర్సింహ
- నారాయణఖేడ్ బాలసదనం నూతన భవనం ప్రారంభం
- వికలాంగులకు స్కూటీల పంపిణీ

**నారాయణఖేడ్, (సిరి న్యూస్):**



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నామని రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే సుమారు 18 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను చేపట్టామని, అతి త్వరలోనే మల్టీపర్పస్ ఏఎన్ఎంలు, నర్సింగ్ ఆఫీసర్ల ఉద్యోగ ఫలితాలను విడుదల చేసి నియామకాలను పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని బాలసదనంలో నిర్వహించిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' వారోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ షెట్కర్‌లతో కలిసి బాలసదనం నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి, అనంతరం అర్హులైన వికలాంగులకు స్కూటీలను పంపిణీ చేశారు.

**అంగన్వాడీల అభివృద్ధికి పక్కా ప్రణాళిక**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యా, వైద్య, మహిళా సాధికారతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా అంగన్వాడీలను, బాలసదనాలను కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యత ప్రభుత్వంపై ఉందని, వీటిని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వ నిధులతో పాటు సీఎస్ఆర్ నిధులను కూడా వినియోగిస్తామని స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణం చేపట్టడంతో పాటు, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంగన్వాడీల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు మరియు చిన్నపిల్లలకు అందుతున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య సేవలను మరింత మెరుగుపరుస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలు అమోఘమని మంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి బాలసదనంలోని బాలికలతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాలికల విజ్ఞప్తి మేరకు బాలసదనంలో తక్షణమే ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 99 రోజుల కార్యాచరణలో భాగంగా చైల్డ్ కేర్ ఇన్‌స్టిట్యూషన్లలో శుభ్రత, ఆరోగ్య శిబిరాలు, అత్యవసర సర్టిఫికెట్ల జారీ వంటి పనులు విజయవంతంగా జరుగుతున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, మున్సిపల్ చైర్మన్ నగేష్ షెట్కర్ తదితరులు పాల్గొన్నారు.



# సమాజ అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలు చేపట్టాలి

- సొంత నిధులతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు
- అన్నారం 5వ వార్డు కౌన్సిలర్ మురళి ముందడుగు
- ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్



**గుమ్మడిదల, మే6 (సిరి న్యూస్):**

గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని అన్నారం గ్రామం 5వ వార్డు కేసీఆర్ కాలనీలో శుద్ధమైన తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వార్డు కౌన్సిలర్ మురళి సొంత నిధులతో ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవయే ధ్యేయంగా తీసుకొని కౌన్సిలర్ మురళి చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని సూచించారు. శుద్ధమైన తాగునీరు అందించడం ద్వారా అనారోగ్య సమస్యలను నివారించవచ్చని, స్థానిక ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. కౌన్సిలర్ మురళి వంటి ప్రజా ప్రతినిధులు సమాజ అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలు చేపట్టడం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. స్థానిక ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కిషన్, సంజీవరెడ్డి, రాజశేఖర్, జైపాల్ రెడ్డి, రమేష్, చక్రపాణి, రాజి రెడ్డి, నాయకులు రాజు, హుస్సేన్, వెంకట్రాం రెడ్డి, శేఖర్ రెడ్డి, సత్యనారాయణ, నరహరి, మహేష్, పార్టీ నాయకులు, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై ప్రత్యేక దృష్టి

- పీఏసీఎస్ చైర్మన్‌గా తిరిగి బాధ్యతలు స్వీకరణ
- బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు

**గుమ్మడిదల,మే 6 (సిరి న్యూస్):**



గుమ్మడిదల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి బుధవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్‌తో పాటు సంఘం డైరెక్టర్లు కూడా తమ పదవులను చేపట్టారు. గతంలో చైర్మన్ తో పాటు డైరెక్టర్ల పదవీకాలం ఫిబ్రవరి వరకు కొనసాగాల్సి ఉన్నప్పటికీ, ప్రభుత్వం అకస్మాత్తుగా సంఘాలను రద్దు చేసింది. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా పీఏసీఎస్‌లకు సంబంధించిన పదవీకాలాన్ని కొనసాగించాలంటూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల మేరకు గుమ్మడిదల పీఏసీఎస్‌లో చైర్మన్, డైరెక్టర్లు తిరిగి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలే తమకు ముఖ్యమని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంఘం కార్యకలాపాలను పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. వ్యవసాయానికి అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులు సమయానికి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటాను తెలిపారు. రైతులు తమ పంటలను విక్రయించుకునే విషయంలో ఎటువంటి ఆటంకాలు రాకుండా కొనుగోలు కేంద్రాలను సమర్థంగా కొనసాగిస్తామని తెలిపారు. ప్రతి రైతు ప్రభుత్వ మద్దతు ధర ప్రయోజనం పొందేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. సంఘం ద్వారా అందించే సేవలను మరింత మెరుగుపరచడం, గ్రామీణ రైతుల ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం తమ లక్ష్యమని ఆయన వెల్లడించారు. రైతుల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దయాకర్ రెడ్డి, సంఘం డైరెక్టర్లు ధర్మారెడ్డి, విజయ, యాద గౌడ్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మి పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో ఉపాధి కూలీలకు వనబోజనం

**మే,06(సిరిన్యూస్)**



ఆకలితో ఉన్న కూలీలకు పని ప్రదేశంలోనే కడుపునిండా అన్నం వడ్డించి అన్నప్రదాతలుగా కూలీలు తాపత్రయపడుతున్నారు. బుధవారం గొల్లపల్లి లోని ఉపాధి కూలీలు ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనానికి సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై భోజనాని వడించారు. ఉపాధి వెళ్లిన కూలీలకు ఉదయాన్నే పనికి వచ్చి మధ్యాహ్నం మండుటెండలో వెళ్లి వంట చేసే ఇబ్బంది లేకుండా అక్కడికక్కడే వంట చేయించి సహపంక్తి భోజనాల చేయడం అభినందనీయం మన్నారు. కూలీలు ఉపాధి పనిలో సమస్యలను అడిగి తెలుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రియాంక నర్సిములు,విరారెడ్డి, అన్వార్, ఎల్లయ్య,పంచాయతీ కార్యదర్శి,సీనియర్ మేట్ మాణిక్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.....

# బాలల హక్కులను కాలరాస్తే ఉపేక్షించం

- రాష్ట్రబాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ చైర్ పర్సన్ సీతాదయాకర్ రెడ్డి

మెదక్
మే,06(సిరిన్యూస్)






బాలల హక్కులను కాలరాస్తే ఉపేక్షించాబో మని రాష్ట్ర బాలల హక్కుల కమిషనర్ చైర్ పర్శన్ సీతా దయాకర్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో ఉమ్మడి మెదక్ జిల్లా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.మెదక్,సిద్దిపేట,సంగారెడ్డి జిల్లాలో బాలకార్మిక వ్యవస్త, బాల్య వివాహాలు,డ్రగ్స్ నియంత్రణ,కిషోర బాలికల ఆరోగ్య అవగాహన ,విద్య అవగాహన, పాఠశాలల్లో డ్రాప్ ఔట్ తగ్గించడం, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు, హాస్టల్లో ఫుడ్ పాయిజన్ సంఘటనలు, సాధారణ ప్రసవాలు, పోక్సో కేసుల నమోదు వివరాలు, అతి ప్రమాద మైనర్ డ్రైవింగ్ అనే అంశాలపై ఉమ్మడి జిల్లా అధికారులనుంచి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలలు సురక్షితంగా, ఆరోగ్యంగా,గౌరవప్రదంగా ఎదగడానికి అవసరమైన అన్ని హక్కులను కాపాడటం ప్రభుత్వంతో పాటు సమాజం మొత్తం బాధ్యత అని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిటీ చైర్పర్సన్ స్పష్టం చేశారు. బాలల హక్కుల ఉల్లంఘున ఎక్కడ జరిగినా,ఎలాంటి ఒత్తిడులు ఉన్నా కూడా కమిటీ కఠిన చర్యలు తీసుకుం టుందని ఆమె గట్టిగా హెచ్చరించారు.చి న్నారులు మన సమాజానికి భవిష్యత్తు బలమైన స్ధంభాలని,వారి శారీరక, మానసిక, భావోద్వేగ వికాసానికి అనుకూల వాతావరణం కల్పించడం అత్య వసరమన్నారు.ఇటీవల కొంతమంది బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తూ బాలలపై దౌర్జన్యాలు, బాల కార్మికత్వం, బాల్య వివాహాలు, విద్యా హక్కుల నిర్లక్ష్యం వంటి ఘటనలు చోటు చేసుకోవడం ఆందోళ నకరం అన్నారు.

**జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ మాట్లాడుతూ**

జిల్లాలో బాలల రక్షణ యంత్రాంగాన్ని మరింత సమర్థవంతంగా పనిచేసేలా సూచనలు జారీ చేసినట్లు తెలిపారు. పాఠశాలలు, హాస్టళ్లు, బాలల సంరక్షణ గృహాలు, అనాథాశ్రమాలు వంటి ప్రదేశాల్లో అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహిస్తూ, చిన్నారుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నామని వెల్లడించారు.తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతీ ఒక్కరూ బాలల హక్కుల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆమె పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు వందనా గౌడ్, చందన, సరిత, అపర్ణ, అగర్వాల్, వచన్ కుమార్ సిద్దిపేట డిఆర్ఓ నాగరాజమ్మ ,మెదక్ అడిషనల్ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,సిద్దిపేట అడిషనల్ ఎస్పీ ఉమ్మడి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల భద్రతపై అవగాహన సమావేశం

- అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం ఇవ్వాలి
- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

మే,06(సిరిన్యూస్)






బ్యాంకుల్లో భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస రావు అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని బ్యాంకు మేనేజర్లు, గోల్డ్ లోన్ సంస్థల మేనేజర్లతో కలిసి భద్రతపై అవగాహన సమావేశం నిర్వహించచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బ్యాంకు లో సీసీటీవీ కెమెరాలు, ఆటోమేటిక్ అలారం సిస్టమ్స్, యాక్సెస్ కంట్రోల్ వంటి ఆధునిక భద్రతా ఏర్పాట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, మెటల్ డిటెక్టర్లు అమర్చాలని పేర్కొన్నారు. బ్యాంకుల్లో భద్రతా లోపాలను గుర్తించేందుకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ బృందాలు జిల్లాలోని బ్యాంకులను తనిఖీ చేసి సీసీటీవీ వ్యవస్థలు, అలారం సిస్టమ్స్, భద్రతా సిబ్బంది పనితీరును సమీక్షించనున్నాయని, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని బ్యాంకు యాజమాన్యానికి సూచించారు.బ్యాంకుల వద్ద అర్మ్డ్ గార్డులు, ఏటీఎం కేంద్రాల వద్ద సెక్యూరిటీ గార్డులను తప్పనిసరిగా నియమించుకోవాలని తెలిపారు. పని చేయని సీసీటీవీలను ఎప్పటికప్పుడు బాగు చేయించి, అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించారు. అలారం సిస్టంను స్థానిక పోలీస్ స్టేషన్తో అనుసంధానం చేయాలని, మోషన్ సెన్సార్ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్కు డయల్ చేయాలని సూచించారు. ఇటీవల జరుగుతున్న దోపిడీ ఘటనలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాలపై కూడా ప్రజల్లో అవగాహన పెంపు అవసరమని తెలిపారు. బ్యాంకు అధికారుల పేరుతో ఫోన్ చేసి ఓటీపీలు, వ్యక్తిగత సమాచారం అడిగే మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐ లు సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి, బ్యాంక్ మేనేజర్ల తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుకు వచ్చే ప్రజలను గౌరవించాలి

- వారిని అమర్యాదగా చూడవద్దు.
- సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలి.
- రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా

రామాయంపేట, మే 6 (సిరి న్యూస్)




బ్యాంకుకు వచ్చే వినియోగ దారులను, ప్రజలను బ్యాంకు సిబ్బంది రిసీవ్ చేసుకో వడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని, అలా కాకుండా వాళ్ళ గౌరవించే విధంగా చర్యలు తీసుకోవాలని రామాయంపేట మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా సూచించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు ఎప్పటికిప్పుడు వినియోగించుకున్నప్పుడే ఆ పథకాలకు సార్ధకత లభిస్తుందని తెలిపారు.మంగళవారం నాడు రామాయంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి లో ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 లో భాగంగా సహకార సంఘాలు– సహకార బ్యాంకు నిర్వహణ కార్యక్రమం నిర్వహించారు. సహకార బ్యాంకు లు సహకార సంఘాల పనితీరు ప్రభుత్వ పథకాల గురించి మున్సిపల్ చైర్మన్ గజవాడ లావణ్య నాగరాజు గుప్తా తెలిపారు.డీసీసీబీ బ్యాంకు మేనేజర్ శ్వేత మాట్లాడుతూ బ్యాంకు ద్వారా ఇచ్చు రుణాలు సహకార సంఘం ద్వారా ఇచ్చు రుణాలు గురించి చెప్పడం జరిగినది. ఎస్బిఐ బ్యాంకు వారు వారి బ్యాంకు పథకాల గురించి వివరించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ రైతులు ఫార్మర్ రిజిస్టేషన్ గురించి పంట నమోదు గురించి మరియు రైతుల అవసరాల గురించి చెప్పడం జరిగినది .కౌన్సిలర్ గజవాడ నాగరాజు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతుల అవస్థల గురించి అధికారులను ప్రశ్నించారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కొనుగోలు ప్రక్రియ గురించి రోజు అధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. రైతులకు ఏదైనా సమస్య ఉంటే నా ద్రుష్టికి తీసుకొని రావాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ లు బాపురెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. అంజిరెడ్డి.. సత్యనారాయణ వైస్ చైర్మన్ నవనీత ,కౌన్సిలర్స్ దేవుని రంజిత్. దాకి శ్యామల.. బైరం స్వప్న. రవి.. యాదగిరి.. అధికారులు ఏ డి ఎ సోమలింగారెడ్డి, ఏ O లు భరత్ , శ్రీనివాస్ ,సొసైటీ సీఈవో పుట్టి నర్సింలు, శోభారాణి ,బాలకృష్ణ, రమేష్, క్రిష్ణ పాషా, మల్లారెడ్డి ,పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# వైభవంగా రేణుక దేవి–జమదగ్ని మహర్షి కళ్యాణం..

- రేణుక మాత ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో జీవించాలి.
- జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి..
- నిజాంపేట్లో కన్నుల పండుగగా కళ్యాణ మహోత్సవం..

రామాయంపేట, (నిజాంపేట) మే 6 (సిరి న్యూస్)



రేణుక మాత ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో జీవించాలని మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి ఆకాంక్షించారు. మెదక్ జిల్లా నిజాంపేట్ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ రేణుక దేవి – జమదగ్ని మహర్షి కళ్యాణం కన్నుల పండుగలా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన కళ్యాణ మహోత్సవంలో బీఆర్ఎస్ నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీ రేణుక దేవి – జమదగ్ని మహర్షుల కళ్యాణం భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్ర కార్యక్రమమని తెలిపారు. ఇలాంటి సంప్రదాయ వేడుకలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో, సాంప్రదాయాలను కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరగడం అభినందనీయమన్నారు.రేణుక మాత ఆశీస్సులతో ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని కోరారు. అనంతరం గౌడ సంఘం సభ్యులు కంఠరెడ్డి.తిరుపతిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాణిక్ రెడ్డి, రామయంపేట మాజీ మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్, రామాయంపేట కౌన్సిలర్ మద్దెల.రమేష్ బాసం. శ్రీనివాస్, కల్వకుంట గ్రామ సర్పంచ్ అందే. కొండల్ రెడ్డి, రాజాక్ పల్లి గ్రామ సర్పంచ్ కనకరాజు నిజాంపేట్ మండల యూత్ అధ్యక్షుడు మావురం.రాజు నిజాంపేట గ్రామ అధ్యక్షుడు చల్మేటి.నాగరాజు, సంగు.స్వామి,పప్పుల. బాపురెడ్డి , గేరుగంటి లక్ష్మీ నరసింహులు, బజార్ రంజిత్ గౌడ్, లచ్చపేట రామ గౌడ్, అందే మాధవరెడ్డి, వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్, పంపరి నగేష్, పున్నా వెంకటస్వామి, తాడేం మల్లేశం, బన్నీ గౌడ్, పెద్ద నారగౌడ్, చిన్న నారగౌడ్ , వెంకటేష్, కనకరాజు, గోపాల్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మంగ్య నాయక్, నరేందర్ నాయక్, సోమ్లా నాయక్, మడవత్ రాజు, సుర మల్లేశం, పరశురాముడు, భాజ. తిరుమల్ , గొల్ల రాజం, దుర్గయ్య, లింగం , బండారి తిరుమల్, కొమ్మాట. బాగులు టిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగనాథ ఆలయంలో ఘనంగా కళ్యాణోత్సవం

**పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ**
**వందలాదిగా హజరైన భక్తులు**



జోగిపేట, మే 06, (సిరి న్యూస్ )

సంగారెడ్డి జిల్లా అందోల్ లోని శ్రీ భునీలా సమేత రంగనాథ స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం భూనీల సమేత శ్రీ రంగనాథ స్వామి, శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత మురళీ కృష్ణ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణంలో అందోలు–జోగిపేట మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల చిట్టిబాబు–రాధిక, బీహె^Œ ఈఎల్కు చెందిన నాగభూషణం దంపతులు వేద పండితుల మంత్రోచ్చరణలతో జరిపించారు. ఈ కల్యాణ ఉత్సవాలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామో దర రాజనర్సింహ హాజరు కాగా, ఆయనకు ఆలయ పూ జారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ నెల 9వ తేదీ (శనివారం) సాయంత్రం రథోత్సవ కార్యక్రమం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కొరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్.కృష్ణారెడ్డి, డీఆర్వో పాండు, కమీషనర్ రవీందర్, తహశీల్దార్ మధుకర్రెడ్డి, జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్ లు తొట్ల రామకృష్ణ, ఆర్.జ్యోతి, కల్పన హరికృష్ణాగౌడ్ పాటు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు తీర్పుతో..

**పిఎసిఎస్ చైర్మన్ గా బాధే చంద్రం.**
**ఏడుగురు డైరెక్టర్ల నియామకం.**




రామాయంపేట, మే 6 (సిరి న్యూస్)

రామాయంపేట సహకార సంఘం చైర్మన్ గా బాధే చంద్రం మరో మారు పదవి బాధ్యతలు తీసుకున్నారు. గౌరవ హైకోర్టు తీర్పు ఇచ్చిన ప్రకారం 14-02-2025 నాటి పాలక వర్గాన్ని తిరిగి నియమించారు. మంగళవారం నాడు పిఎసిఎస్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో చంద్రంతో పాటుగా పాలకమండలి డైరెక్టర్లు కూడా పదవి బాధ్యతలు చేపట్టారు.డైరెక్టర్ లుగా శ్రీమతి బి సులోచన,పోచమ్మల ఐలయ్య ,సుధాకర్ రెడ్డి ,వుడెం లక్ష్మారెడ్డి, రామావత్ లక్ష్మి ,లద్ద నిర్మల,హెచ్ ,భాగ్యలక్ష్మ పదవి బాధ్యతలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో సీఈవో పుట్టి నరసింహులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వద్దు

**తాహాసిల్దార్ శ్రీనివాస్**



వెల్దుర్తి,మే 06, (సిరి న్యూస్ )

ప్రజాపాలన ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తుందని, రైతులకు ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవలసిన బాధ్యత అధికారులకు ఉందని, వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని మండల తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం వెల్దుర్తి మండలంలోని ఆరెగూడెం చర్లపల్లి వెల్దుర్తి గ్రామంలోని ఐకెపి సెంటర్లు పిఎసిఎస్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. ఐకెపి సెంటర్ల నిర్వహణ తీరును పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఐకెపి , పి ఎ సి ఎస్ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, టెంటు, తేమ శాతానికి సంబంధించిన పరికరాలు , వర్షం వస్తే ధాన్యం తడవకుండా ముందస్తు గా టార్పినులు, అందుబాటులో ఉంచుకోవాలని అలాగే ప్రణాళికలతో కొనుగోలు కేంద్రాల నిర్వహకులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. లారీలు అందుబాటులో ఉన్నాయని రైతులు అధైర్య పడవద్దు అని చివరి వరకు ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాలుగోన్నారు.

# పుట్టు పంచల వేడుకలో హెల్మెట్ల బహుమతి



**మునిపల్లి, మే 6 (సిరి న్యూస్):**

మునిపల్లి మండలంలోని హైద్లపూర్ గ్రామంలో నిర్వహించిన పుట్టు పంచల కార్యక్రమంలో అల్లాపూర్ గ్రామ సర్పంచ్ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల చేతుల మీదుగా తల్లిదండ్రులకు హెల్మెట్లు బహుమతి అందజేసి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హైద్లపూర్ సర్పంచ్ రమేష్, మల్లి కార్జునపల్లి సర్పంచ్ మల్లేశం, మాజీ సర్పంచ్ విట్టల్‌తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భద్రతా ఏర్పాట్లపై ఎస్సై పరిశీలన





**ఝరాసంఘం , మే 6 (సిరి న్యూస్)**

కోహిర్‌లోని మనీషా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో ఇటీవల 82 గ్యాస్ సిలిండర్లు చోరీకి గురైన ఘటన నేపథ్యంలో, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఝరాసంగం పోలీస్ స్టేషన్ ఎస్సై క్రాంతి పటేల్ స్థానిక కె ఎస్ ఎస్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడిన ఆయన, సీసీ కెమెరాల పర్యవేక్షణ, రాత్రి భద్రత, సిలిండర్ల నిల్వ ప్రాంతాల్లో అదనపు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు.

# శివంపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు!

## సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ ముదిరాజ్!!



**శివంపేట మే 6 (సిరి న్యూస్)**

శివంపేట మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా శివంపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ మాట్లాడుతూ వేసవి ని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు బ్యాంకుకు మరియు మండల రెవెన్యూ కార్యాలయం మండల అభివృద్ధి అధికారి కార్యాలయం రక్షకభట నిలయం వివిధ ప్రభుత్వ కార్యాలయమునకు వచ్చే ప్రజలకు ఇబ్బంది పడుతున్నారని విషయాన్ని గుర్తించి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు శివంపేట గ్రామస్తులు యువకులు తదితరులు చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అత్యాశే సైబర్ నేరగాళ్లకు బలం

- ఐపీఎల్ టికెట్లు, డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసం
- ఆన్ లైన్ ఫ్రాడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి
- అవగాహనతోనే అడ్డుకట్ట వేయడం సాధ్యం
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్
- సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన

**సంగారెడ్డి, (సిరి న్యూస్):**

సైబర్ నేరాల నుండి ప్రజలకు విముక్తి కల్పించడానికి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా 'సైబర్ జాగ్రుకత దివాస్' పేరుతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. మే నెల మొదటి బుధవారాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లా వ్యాప్తంగా ఆన్‌లైన్ మోసాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా సంగారెడ్డి నర్సింగ్ కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి టౌన్ ఇన్‌స్పెక్టర్ రాము నాయుడు, సైబర్ సెల్ టెక్నికల్ అసిస్టెంట్ రాజలింగా గౌడ్ మాట్లాడుతూ.. అతి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపా దించాలనే అత్యాశే సైబర్ నేరగాళ్లకు వలగా మారుతోందని పేర్కొన్నారు. ఈ రోజుల్లో చదువుకున్న విద్యావంతులే ఈ తరహా మోసాలకు ఎక్కువగా గురవుతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఐపీఎల్ టికెట్ల పేరుతో తప్పుడు ఐడీలతో మోసాలు చేయడం, మల్టీ లెవల్ మార్కెటింగ్, నకిలీ ట్రేడింగ్, పార్ట్ టైమ్ ఉద్యోగాలు మరియు ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులను హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు సృష్టిస్తున్న 'డిజిటల్ అరెస్ట్' అనే అంశంపై ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, అసలు



చట్టపరంగా డిజిటల్ అరెస్ట్ అనే విధానమే ఉండదని అధికారులు స్పష్టం చేశారు. ఏ పోలీసు అధికారి కూడా నేరుగా వీడియో కాల్స్ చేసి విచారణ జరపరని, పోలీసులం అని చెబుతూ వీడియో కాల్స్ చేసే వారిని నమ్మవద్దని వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతికతను వాడుకొని సైబర్ నేరాలు పెరిగే అవకాశం ఉన్నందున, అపరిచితులతో ఆన్‌లైన్ పరిచ యాలకు దూరంగా ఉండాలని, తెలియని లింక్స్ లేదా ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయవద్దని సూచించారు. ఎవరైనా సైబర్ నేరానికి గురైతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా 'గోల్డెన్ అవర్' (48 గంటల లోపు) 1930 నంబర్‌కు కాల్ చేయాలని లేదా ఎన్సీఆర్పీ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని ఎస్పీ సూచించారు. అప్రమత్తంగా ఉండి సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి ఉన్నప్పుడే వీటిని కట్టడి చేయవచ్చు అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సుశీల, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోకిరీల ఆటకట్టించిన 'లేడీ సింగం'!

- సామాన్య మహిళగా అర్ధరాత్రి వేళ..
- దిల్సు ఖ్‌నగర్ బస్టాండ్‌లో మూడు గంటల పాటు ఒంటరిగా
- పోలీస్ కమిషనర్ సుమతి సాహసం
- ఒంటరి మహిళ అని వేధించిన 40 మంది
- పోకిరీలను స్వయంగా పట్టించిన వైనం
- గంజాయి, మద్యం మత్తులో విద్యార్థుల వీరంగం
- అదుపులోకి తీసుకున్న పోలీసులు
- బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే మహిళా భద్రతపై 'స్పెషల్ ఆపరేషన్'

**తెలంగాణ బ్యూరో (సిరి న్యూస్):**



అది అర్ధరాత్రి 12 గంటల సమయం.. నిర్మానుషంగా ఉన్న దిల్షుక్ నగర్ బస్టాండ్ వద్ద ఒక సాధారణ మహిళ బస్సు కోసం ఎదురుచూస్తూ నిల్చుంది. ఒంటరిగా ఉన్న ఆ మహిళను చూసిన తుంటరి యువకులు, అక్కడ నిత్యం చేసేలాగే వెకిలి చేష్టలు, వికృత చర్యలతో వేధించడం మొదలు పెట్టారు. అయితే, ఆ మహిళ ఇసుమంతైనా భయపడకుండా మూడు గంటల పాటు సహనంతో వారి ఆగడాలను భరించింది. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. ఏకంగా 40 మంది యువకులు ఆమె చుట్టూ చేరి అసభ్య ప్రవర్తనతో ఇబ్బంది పెట్టారు. ఆ పోకిరీలకు తెలియదు, తమ ఎదుట ఉన్నది సామాన్య మహిళ కాదు.. మల్కాజిగిరి కొత్త పోలీస్ కమిషనర్ సుమతి ఐపీఎస్ అని.

### నిత్యం వేధింపుల అడ్డాగా దిల్ షుక్ నగర్

మల్కాజిగిరి కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే సుమతి గారికి ఒక ఫిర్యాదు అందింది. దిల్షుక్ నగర్ బస్టాండ్ వద్ద రాత్రి వేళల్లో బస్సుల కోసం వేచి చూసే అమ్మాయిలపై పోకిరీల వేధింపులు మితిమీ రిపోతున్నాయని, పోలీసులు ఉన్నా పట్టిం చుకోవడం లేదని బాధితులు మొరపెట్టు కున్నారు. దీనిపై తక్షణమే స్పందించిన ఆమె, ఎవరికీ చెప్పకుండా ఒంటరిగా క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసు కోవాలని నిర్ణయించుకున్నారు. మూడు రోజులుగా అక్కడి పరిస్థితులను గమనిస్తూ, మంగళవారం అర్ధరాత్రి నుండి బుధవారం తెల్లవారుజాము 4 గంటల వరకు ఈ ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించారు.

### అదుపులోకి 40 మంది పోకిరీల గుంపు

ఒక సాధారణ మహిళగా బస్టాండ్ లో నిల్చున్న కమిషనర్ ను చుట్టుముట్టిన సుమారు 40 మంది యువకులు, కుక్కల్లాగా ప్రవర్తిస్తూ ఆటవికమైన ప్రశ్నలతో వేధించారు. మద్యం, గంజాయి మత్తులో ఉన్న ఈ యువకుల్లో విద్యార్థులే ఎక్కువగా ఉండటం గమనార్హం. మూడు గంటల పాటు వారి వికృత చేష్టలను ఓపికగా గమనించిన ఆమె, ఒక్కసారిగా తన ఉగ్రరూపం దాల్చారు. తానెవరో తెలిసిన తర్వాత పోకిరీల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. వెంటనే సమాచారం అందుకొని వచ్చిన పోలీసులు ఆ 40 మంది యువకులను కస్టడీలోకి తీసుకున్నారు.

### నిర్లక్ష్యపు ఖాకీల తీరుపై ఆగ్రహం

ఈ ఆపరేషన్ సందర్భంగా మరో షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. మేడం స్వయంగా డ్యూటీలో ఉండి మూడు గంటల పాటు వేధింపులకు గురవుతున్నా, అటువైపు పెట్రోలింగ్ పోలీస్ వాహనం రాకపోవడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రక్షణ కల్పించాల్సిన పోలీసుల నిర్లక్ష్యం వల్లే మహిళలకు ఇలాంటి కష్టాలు ఎదురవుతున్నాయని గుర్తించారు. ఒక ఉన్నతాధికారి స్వయంగా రంగంలోకి దిగి మహిళల కష్టాలను అనుభవించి మరీ పరి ష్కరించడం పట్ల ప్రజల్లో హర్షం వ్యక్తమ వుతోంది. 'పోలీస్ అంటే రక్షణ' అనే నమ్మకాన్ని ఈ ఘటనతో సుమతి ఐపీఎస్ మరోసారి నిరూపించారు.

# శివంపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు!

- సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్ ముదిరాజ్!!

**శివంపేట మే 6 (సిరి న్యూస్)**

శివంపేట మండల కేంద్రంలోని మేజర్ గ్రామపం చాయతీ అయినా శివంపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ మాట్లాడుతూ వేసవి ని దృష్టిలో ఉంచుకొని చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు బ్యాంకుకు మరియు మండల రెవెన్యూ కార్యాలయం మండల అభివృద్ధి అధికారి కార్యాలయం రక్షకభట నిలయం వివిధ ప్రభుత్వ కార్యాలయమునకు వచ్చే ప్రజలకు ఇబ్బంది పడుతున్నారని విషయాన్ని గుర్తించి చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేశం, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు శివంపేట గ్రామస్తులు యువకులు తదితరులు చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# దుర్గాదేవిని దర్శించుకున్న చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి





**పాపన్నపేట మే 6 (సిరి న్యూస్):**

ఏడుపాయల వనదుర్గాదేవిని బుధవారం తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతాదయాకర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో చైర్మన్ సీతా దయాకర్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు.అమ్మ వారికి సీత దయాకర్ రెడ్డి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు సీతాద యాకర్ రెడ్డికి ఘనంగా సత్కరించి అమ్మవారి అనుగ్రహాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు. చైర్మన్ వెంట బోర్డు సభ్యులు వందన గౌడ్, చందన, వచన్ కుమార్, బండి అపర్ణ, ప్రేమ్ లత అగర్వాల్, దేవస్థాన సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలి.

- ఇంటింటికి తిరిగిన బిజెపి నాయకులు...

**రామాయంపేట, మే 6 (సిరి న్యూస్)**



మంగళవారం నాడు రామాయంపేట పట్టణ కార్యాలయంలో, భారతీయ జనతా పార్టీ రామాయంపేట పట్టణం, రామాయపేట మండలం, నిజాంపేట మండలాలకు సంబంధించి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్, జిల్లా ప్రభారీ మురళీధర్ గౌడ్ ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు హాజరై దిశా నిర్దేశం చేశారు. పదో తారీఖున జరిగే మోడీ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మూడోసారి గెలిచిన తర్వాత మొదటిసారి మన రాష్ట్రానికి రావడం ,మొదటిసారి కాబట్టి ఈ పరిస్థితుల్లో జన సముద్రాన్ని తలపించేలా జన సమీకరణ చేయాలని, జన సమీకరణ కోసం ఇంటింటికి వెళ్లి ఆహ్వానించడం జరగాలని, అదే విధంగా యువతతో ర్యాలీలు నిర్వహించి సభకు ఆహ్వానించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చా. పాలనలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, రెండున్నర సంవత్సరాల్లో ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క హామీలు కూడా నిలబెట్టలేదని విమర్శించారు. వ్యవసాయదారులను నిండా ముంచిందని , వరి ధాన్యం కళ్ళల్లో ఉన్న ఇప్పటివరకు ధాన్యం కొనకుండా రైతులను నిండా ముంచుతున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. ప్రధాని మోడీ పదో తారీకు వచ్చి పోయిన తర్వాత ప్రభుత్వాన్ని అడుగడుగున నిలదీస్తామని, ప్రభుత్వం చేసే అనేక దుర్మార్గాల ఎండ కడతామని ,ఈ ప్రభుత్వంలో అన్ని రకాల ధరలు అధికమయ్యాయి అని విమర్శించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని అధికారంలోనికి తీసుకురావడానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. మనమందరం కలిసికట్టుగా పనిచేసి ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు పార్టీ ఆధ్వర్యంలో ప్రణాళిక తయారు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు అవినాష్ రెడ్డి , మండల అధ్యక్షులు లక్ష్మాపూర్ సర్పంచ్న వీన్ గౌడ్ , కౌన్సిలర్ శంకర్ గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చింతల శేఖర్ ,అక్కన్నపేట సర్పంచ్ బక్కయ్య గారి యాదగిరి, పట్టణ ప్రధాన కార్యదర్శి అనిల్, పట్టణ నాయకులు పబ్బ సత్యనారాయణ గుప్తా, అనంతలక్ష్మి ,రమణ గుప్తా, మహిళా మోర్చా అధ్యక్షురాలు లావణ్య ,జిల్లా నాయకులు దోమకొండ రాములు , మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, యువ మోర్చా అధ్యక్షుడు కన్నయ్య, యువమోర్చా నాయకులు శేఖర్, నాగరాజు ,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండండి

**పాపన్నపేట్ మే 6 (సిరి న్యూస్)**




అత్యాశకు వెళ్ళి ఆర్థికంగా నష్ట పోవద్దని సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని రైతులు, ప్రజలు అప్రమత్తం గా ఉండాలని పాపన్న పేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పాపన్న పేట సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా, మెదక్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రైతులు, ప్రజలకు సైబర్ నేరాలు, దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక యుగంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా డిజిటల్ లావాదేవీల వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, ఈ-మెయిల్స్, లింక్‌లను నమ్మవద్దని, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ వంటి గోప్యమైన వివరాలను ఎవరికీ చెప్పకూడదని హెచ్చరించారు. అరుగాలం కష్టించి పండించిన ధాన్యం విక్రయించిన డబ్బులు రైతుల ఖాతాలలో ప్రభుత్వం వేయడంతో సైబర్ నేరగాళ్ళు లేని పోనీ లింకులు పంపుతూ, వ్యక్తిగత సమాచారం రాబట్టెందుకు కుతంత్రాలు పన్నుతారని జాగ్రతగాఉండాలనిసూచించారు . రైతులు తెలిసి తెలియక సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడి డబ్బులు పొడగొట్టు కుంటున్నారని. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా సమీప పోలీస్స్టేషన్‌నుసంప్రదించాలని సూచించారు.నకిలీ అకౌంట్ల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో రైతులు, వివిధ గ్రామాల ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకం

**సత్తుపల్లి(సిరి న్యూస్ ):** వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో కీలకమని కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి అన్నారు. కల్లూరు మండల కేంద్రంలో బుధవారం ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే ఈ ప్రణాళిక విజయవంతంగా అమలు అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గ్రామీణ స్థాయిలో ప్రజలకు చేరేందుకు వారి సహకారం ఎంతో అవసరమని అన్నారు. రైతులు, మహిళా సంఘాలు, యువత ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా దిగుబడులు పెంచుకోవచ్చని తెలిపారు. ఆధునిక పద్ధతులు అవలంభించడం ద్వారా ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు రైతులకు లాభాలు పెరుగుతాయని వివరించారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజల సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు కల్పించడం, పంటలకు సరైన ధరలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.


# ఘనంగా రైతు వారోత్సవాలు



**ఆదిలాబాద్(సిరి న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం"లో భాగంగా ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం రైతు వారోత్సవాలను పురస్కరించుకుని వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య, మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు పొందాలంటే మార్కెటింగ్ విధానాలపై సమగ్ర అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న మార్కెట్ సదుపాయాలు, ధరల సమాచారం, నిల్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ వ్యవస్థపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ సిబ్బంది, రైతులు, వ్యాపారులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై పోలీసుల కఠిన చర్యలు

- మూడు లారీలు సీజ్
- ప్రధాన నిందితుల అరెస్ట్



**సత్తుపల్లి(సిరి న్యూస్ ):** సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్న నేపథ్యంలో పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. స్థానిక ఎస్సై కవిత ఆధ్వర్యంలో మూడు లారీలను సీజ్ చేసి, ప్రధాన నిందితులను అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆంధ్ర ప్రదేశ్లో ఉచితంగా అందించే ఇసుకను అక్రమంగా దారి మళ్లిస్తూ ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం కడప గ్రామానికి చెందిన పాటిబండ్ల పార్థసారథి చౌదరి తనకు చెందిన మూడు లారీల ద్వారా కొవ్వూరు గోదావరి నది ఇసుక ర్యాంప్ నుంచి తెలంగాణలోని ఖమ్మం జిల్లా సరిహద్దు మండలాలకు తరలిస్తున్నట్లు గుర్తించారు. మధ్యవర్తుల ద్వారా ఇసుకను విక్రయిస్తూ రాష్ట్ర మైనింగ్ చట్టాలను ఉల్లంఘించి ప్రభుత్వానికి నష్టం కలిగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అతనిపై ఎనిమిది కేసులు నమోదైనప్పటికీ అక్రమ కార్యకలాపాలు ఆపకపోవడంతో పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. మార్చి 30న ఏపీ 16 డీజే 4888 నంబర్ లారీ ద్వారా అక్రమంగా ఇసుక తరలిస్తున్న సమయంలో డ్రైవర్ విష్ణువర్ధన్ను లారీతో పాటు పట్టుకుని స్టేషన్కు తరలించారు. విచారణలో పార్థసారథి చౌదరి, అతని సహచరుడు ఆముదాల మధు ప్రమేయం ఉన్నట్లు తెలిసింది. దీంతో వారిపై చీటింగ్ కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న పార్థసారథి చౌదరిని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఆదేశాల మేరకు హైదరాబాద్లో రామోజీ ఫిలింసిటీ సమీపంలో అరెస్టు చేశారు. అలాగే ఆముదాల మధును కల్లూరు గూడెంలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఇద్దరినీ సత్తుపల్లి కోర్టులో హాజరుపర్చారు. అక్రమ ఇసుక రవాణాపై ఇకపై మరింత కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

# బొల్లారం బస్తీల్లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి పర్యటన







**జిన్నారం మే 6 సిరి న్యూస్**

బొల్లారం డివిజన్లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి అధికారులతో కలిసి బుధవారం ఉదయం కాలనీలలో పర్యటించారు. బొల్లారంలో అనేక సమస్యలతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారని ఆయన తెలిపారు.జిహెచ్ఎంసి డివిజన్లో ఉన్న అధికారులను వెంబడి పెట్టుకొని ఉదయాన్నే బస్తీలోకి వెళ్లి సమస్యలను గుర్తించి అధికారులకు వెంబడే వీటిని పరిష్కరించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ బొల్లారం కాలనీల ప్రజలు అనేక మౌలిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు ప్రధానంగా ఉన్నాయని ఆయన తెలిపారు .సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఆనంద్ కృష్ణారెడ్డి, ఈర్ల రాజు ముదిరాజ్, శ్రీధర్, రవీందర్ రెడ్డి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# దళితరత్న అవార్డు గ్రహీత మల్యాల కరుణాకర్కు సన్మానం



**గుడిహత్నూర్(సిరి న్యూస్ ):** దళితరత్న అవార్డు గ్రహీత మల్యాల కరుణాకర్ను గుడిహత్నూర్ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ సమాజ సేవలో విశేష కృషి చేస్తూ దళితుల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమిస్తున్న కరుణాకర్కు ఈ అవార్డు దక్కడం గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తొడసం దౌలత్ రావు, ఆడే జైపాల్, చిట్యాల గంగన్న, సతీష్, రాంకిషన్, ప్రవీణ్ కుమార్, పవర్ మల్లారి, కృష్ణ, ఉర్వేత రోహిదాస్, రాథోడ్ గణేష్, జైరాం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



**భోరజ్(సిరి న్యూస్ ):** మండల కేంద్రంలోని శ్రీ రామాలయంలో బుధవారం నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం శాస్త్రోక్తంగా, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ దీపక్ రావు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శాంతన్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపక్ రావు, శాంతన్ రావులతో పాటు సీనియర్ నాయకులు పొట్ట అశోక్, సన్నీ, గన్నోజి రాజేశ్వర్, శైలేష్లను మండల నాయకులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో శాంతి, సోదరభావాలను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతిఒక్కరూ దైవచింతనతో ఉండాలని, దేవాలయాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.